వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 5 , నవంబర్, 2022 16 పేజీలు

## ఉపాధ్యాయులు లెసన్ ప్లాన్ ఆధారంగా పాఠాలు బోధించాలి



కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు 16లో..

# నకిలీ నక్సల్స్ అలజడి



2 లో..

ప్రభాతవార్తప్రతినిధి,మహబూబాబాద్: నక్సల్స్ కదలికలు తగ్గటంతో ఇదే అదునుగా భావించిన నకిలీ నక్సలైట్లు నక్సల్స్‌మని చెప్పుకుంటూ డబ్బుకోసం బెదిరింపులు, కిడ్నాపులకు పాల్పడుతూ మూడు నెలలుగా మావోయిస్టుల పేరుతో పోన్లు చేసి మరీ వసూళ్లకు పాల్పడుతున్నారు. ప్రస్తుతం మావోయిస్టు అధికార ప్రతినిధి పేరుతో ఈ బెదిరింపులు చేస్తున్నారు. ఈ నకిలీ నక్సల్ ముఠా బయ్యారం ఇల్లందు మండలాలకు చెందిన నలుగురు ఒక ముఠాగా ఏర్పడి మావోయిస్టుల పేరుతో లక్షల రూపాయలు వసూళ్లుచేశారు. మాట వినని వారిని కిడ్నాప్ చేసి తాము డిమాండ్ చేసిన మేరకు ఇచ్చిన తర్వాతనే వదిలి పెట్టడం చేస్తున్నారు. మహబూబాబాద్ బయ్యారం ఖమ్మం ఇల్లందులలోని ఫెర్టిలైజర్ వ్యాపారులను మొక్కజొన్న వ్యాపారులను బస్తాలు అమ్మేవారినే ఎంచుకుని వసూళ్లు చేస్తున్నారు.

- డబ్బుకోసం కిడ్నాప్
- లక్షల్లో వసూళ్లు
- ఫెర్టిలైజర్, మొక్కజొన్న వ్యాపారులపైనే గురి
- మూడునెలలుగా కొనసాగుతున్న దందా

# పోలీసుల అంతర్మథనం

- సెలవు లేని ఉద్యోగం ఇరవై నాలుగు గంటలూ అప్రమత్తమే
- తీరిక లేని ఉద్యోగం అధికార పార్టీ నాయకులతో నిత్యం ఒత్తిళ్ళు
- కుటుంబాలకు దూరం వేలా పాలా లేదు, పండగ పబ్బం లేదు
- ప్రసంశలు, సంతోషం దేవుడురుగు వెన్నాడుతున్న అనారోగ్యం
- ఒంటిపై ఖాకీ అంత గాంభీర్యం వెంటాడుతున్న అంతర్మథనం



వరంగల్ క్రైమ్ ,ప్రభాతవార్త: న్యాయానికి ధర్మానికి ప్రతి రూపాలైన ఖాకీల మనసు ఒక సారి తలుపు తెరచి చూస్తే అశాంతి, అభద్రత, నిత్యం ఖాళీగానే ఉన్నట్టు కనిపిస్తారు. ఎందుకంటే జీవితాల్లో ఒకసారి డ్యూటీలో జాయిన్ అయితే ప్రతి నిమిషమూ అదే ఆలోచన ఎక్కడ ఏమైపోతుందో ఏదైనా జరిగితే ఉన్నతాధికారులు ఏమాంటారోనని అందోళన వెంటాడుతోంది. వృత్తి రీత్యా సకాలంలో కుటుంబంతో గడపలేడు అలాగని జీవనాధారమైన ఉద్యోగాన్ని వదలలెడు. అందుకే పండుగైనా పబ్బమైనా సెలవు ఉండదు, నిత్యం, శాంతి భద్రతల పరి రక్షణతో ఒత్తిడికి గురవుతున్నారు. 2లో..

## జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సర్వంసిద్ధం

- ప్రత్యేక అధికారుల నియామకం
- రైతులకోసం టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. 16లో..

## కార్మికుల కార్యాలయంలో కేటుగాళ్ళు అరెస్ట్

వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త: నకిలీ ధృవ పత్రాలతో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సహకారంతో తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి పథకాల సోమ్ము కాజేసిన ముఠాలోని ఇద్దరు నిందితులను టాస్క్ ఫోర్స్ నర్సంపేట, నెక్కొండ పోలీసులు సంయుక్తంగా శుక్రవారం అరెస్ట్ చేయగా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సహ మరో ఐదుగురు నిందుతులు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. నిందితుల నుండి దరఖాస్తులు, సిపియూ, మానిటార్, సెల్ ఫోన్, ఐదు వేల నగదును స్వాదీనం చేసుకున్నారు. పోలీసులు ఆరెస్టు చేసిన వారిలో వరంగల్ జిల్లాకు చెందిన రాపాక వీరభద్రస్వామి 47, పర్శ రవి39, మరో ఐదుగురు మహమ్మద్ అలీ, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, లావుడ్యా నరసింహ, చందు, లావుడ్యాపుల్యా, చిందం అశోక్ ఉన్నారు. ఈ అరెస్ట్‌కు సంబంధించిన వరంగల్ పోలీస్ కమీషనర్ వివరాలను వల్లడిస్తూ తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం



2 లో..



# నకిలీ నక్సల్స్ అలజడి

(మొదటి పేజీ తరువాయి..)

ఇల్లందులోని ఓ పెర్టిలైజర్ వ్యాపారిని 3లక్షలు డిమాండ్ చెయ్యగా నిరాకరించడంతో ఆ వ్యాపారి కొడుకుని కిడ్నాపు చేసి 3లక్షలు ఇచ్చిన తర్వాతే వదిలిపెట్టినట్లుగా తెలిసింది. ఇదే పట్టణంలో మరికొంతమంది ఫెర్టిలైజర్ షాపు యజమానుల నుండి లక్షల రూపాలు వసూళ్లు చేశారనే ప్రచారం ఉంది. ఇతర నక్సల్స్ గ్రూపుల పేరు చెప్పి వసూళ్లు చేసి ఉంటే లీగల్‌గా ఉన్న ఆపార్టీ నాయకులను ఆశ్రయించే అవకాశం ఉండేది. కాని ఈ నకిలీలు తెలివిగా మావోయిస్టుల పేరు ఆపై జగన్ పేరుతో ఈ అక్రమ వసూళ్లకు తెర లేపారు. మూడు నెలలుగా నక్సల్స్ పేరుతో ఈ దందా కొనసాగు తున్నప్పటికి పోలీసులు గుర్తించలేక పోయ్యారు. ఇల్లందులో తమ పథకం విజయవంతం కావడంతో బయ్యారం ప్రాంతంలోని పురుగు మందుల షాపుల యజమానులకు పోన్లుచేసి తాము మోవోయిస్టులని తమ పార్టీకి చందాలు ఇవ్వాలని డిమాండ్ చెయ్యడం ప్రారంభించారు. అలాగే ఖమ్మంలోని మొక్కజొన్న వ్యాపారులకు కూడా ఇదే పద్దతిలో పోన్లు చేసి కొంతమేరకు వసూళ్లు చేశారని తెలుస్తుంది. మరి కొందరు రేపు మాపు అంటూ కాలం వెళ్లదీయగా మహబూబాబాద్ వ్యాపారి కూడా కలుస్తాని చెబుతూ వచ్చాడు. అలానే బయ్యారం మండల కేంద్రంలోని పెర్టిలైజర్ వ్యాపారికి రెండు నెలల క్రితమే పోన్ చేసి డబ్బుల డిమాండ్ చేశారు. అయితే ఈ నకిలీ నక్సల్స్ ప్రత్యేకంగా పురుగు మందుల వ్యాపారులను మొక్కజొన్న వ్యాపారులపైననే గురిపెట్టడానికి కారణం లేకపోలేదు. ఈనకిలీ నక్సల్స్ ముఠాలో పురుగుమందుల, మొక్కజొన్న వ్యాపారం చేసేవాళ్లు కూడా ఉండటంతో ఈ వ్యాపారులనే టార్గెట్ చేశారు. ఎందుకంటే ఎవరి ఆర్థిక స్థితి ఏమిటో తెలిసి ఉండటంతో డిమాండ్ కూడా అదే పద్ధతిలో చేసి వసూళ్లకు పాల్పడ్డారు. బయ్యారం గందంపల్లిలోని పురుగుమందుల వ్యాపారులకు పోన్లుచేసి తమ పార్టీకి డబ్బులు కావాలని మావోయిస్టు జగన్‌ను మాట్లాడుతున్నానని తాము చెప్పిన చోట డబ్బు ఇచ్చివెళ్లాలని తాము చెప్పినట్లుగా చెయ్యకపోతే ప్రాణాలు తీస్తామని బెదిరించడంతో బయపడిన వ్యాపారులు తాము పెద్దమొత్తంలో ఇచ్చుకోలేమని నష్టాల్లోఉన్నామని వేడుకోగా తమకు ఎవరికి ఎంత ఆదాయం వస్తుందో తెలిసే అడుగు తున్నామని చెప్పి ప్రతి మందుల షాపుకు 50వేల నుండి లక్ష రూపాయలవరకు డిమాండ్ చేసినట్లుగా తెలిసింది. దాదాపుగా 15రోజులుగా ఈ పోన్లుచేస్తూ బెదిస్తున్నారు. అయితే ఈ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు లేవు పోన్లద్వారా బెదిరింపులు రావడంతో ఈ వ్యాపారుల్లో ఒకరికి అనుమానం వచ్చి పోన్లద్వారా డబ్బులు డిమాండ్ విషయంను పోలీసులకు చెప్పడం ముందుగా పోలీసులు కూడా ఇది నిజమో అబద్దమో అనేదాన్ని నిర్ధారణ చేసుకోవడం కోసం పోన్ స్విచ్ఆఫ్ చేసుకోమని బాదితుడికి సలహాఇచ్చారు దీంతో బాదితుడు ఒకరోజు మొత్తం తన పోన్‌ను స్విచ్చాఫ్ చేసుకున్నాడు మరల పోన్‌ను ఓపెన్ చేశాడు. మరల మావోయిస్టుల పేరుతో వ్యాపారి పోన్ద్వారా బెదిరించడం వెంటనే డబ్బులు తేకపోతే కుటుంబాన్ని హతమారుస్తామని బెదిరించడంతో బయపడిన వ్యాపారి అంత ఇచ్చుకోలేనని చెప్పి కొంత ఇవ్వడానికి ముందుకు వచ్చాడు. అయితే పోలీసులు ఈ నకిలీ నక్సల్స్‌ను అదుపులోకి తీసుకున్నట్లుగా ప్రచారం జరుతున్నప్పటికి నిర్ధారించలేదు. మొత్తానికినక్సల్స్ పేరుతో నకిలీనక్సలైట్లుగా అవతారం ఎత్తి సులువుగా అక్రమ మార్గంలో డబ్బులు సంపాదిండం ఎంచుకున్నారు.

# పోలీసుల అంతర్మధనం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రాణం కంటే విలువైన ఉద్యోగాన్ని వదలలేక వత్తిళ్లను తట్టుకోలేక కింది స్థాయి నుండి ఓ స్థాయి అధికారి వరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు కుటుంబాలను కదిలింప జేయడం చూస్తున్నాం.

**సమాజంలో పోలీసు పాత్ర :**

సమాజంలో కొందరు పోలీస్ ఉన్నతాధికారుల ఉద్యోగ రీత్య విజయాలను చూస్తుంటే నిజ జీవితంలో హిరోలుగా కనిపిస్తూ కీలకంగా మారుతున్నారు. ప్రజలు ప్రశాంతంగా జీవించాలంటే శాంతి భద్రతలు బాగుండాలంటే వాటిని పరిరక్షించే పోలీసులు ప్రధాన భాధ్యత అనడంలో ఎలాంటి అనుమానాలు లేవన్నది జనాలనుండి వినిపిస్తున్న వాస్తవం. పోలీస్ వ్యవస్థ విలువైనది అటువంటిది అధికారంలో ఉన్న రాజకీయ పార్టీల కనుసన్నల్లోనే నడవడం నేరుగా ప్రభుత్వం ఏమి చెబితే అది చేయాల్సిన పరిస్థితి రావడం గతంలో కోన్ని విషయాలల్లో పబ్లిక్ నుండి తెలియకుండా పోలీసు వ్యవస్థకు చెడ్డపేరు రావడం అప్రదిష్ట పాలు చేస్తుంది. ఎంత పెద్ధ అధికారి అయినా పైఅదికారుల మాటా వినకపోతే ఎక్కడికో బదిలీ అవుతున్నారు. లేదా పోస్టింగ్ లేకుండా ఖాఖీగా కూర్చోవాల్సి రావడం దురదుష్ట కరంగా మారుతోంది. గతంలో ఒక ప్రాతంలో ఒక సామాజిక వర్గం ప్రాబల్యం ఎక్కువ ఉంటే అక్కక్కడ వేరే సామాజిక వర్గాలకు చెందిన అధికారులను నియమించేవారు. ప్రస్తుత పరిస్థితులు భిన్నంగా మార్పులు వచ్చి ఎవరి సామాజిక వర్గానికి చెందిన అధికారులను వారు పోస్టింగ్ ఇప్పించుకోవడం తో శాంతి భద్రతల విఘూతానికి అడ్డుపడుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరి పని వారు చేసుకుంటూ పైరవీలు చేయని అధికారులు కొందరికి పోస్టింగ్‌లు కూడా ఉండకపోవడం, ఉన్నా సరైన ప్రాతలకు పోస్టింగ్‌లు రాకపోవడం కొందరు అధికారులను మనోవేదనకు గురి చేస్తోంది.

**వీక్లీ ఆఫ్‌ల జాడేది:**

గ్రేటర్ వరంగల్ కాకుండా రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు వీక్లీ ఆఫ్‌లు అందని ద్రాక్షగా మిగిలిపోయింది. చాలా కాలం పోరాడి వీక్లీ ఆఫ్ సాధించుకున్న పోలీసులకు అమలు చేసినట్టే చేసి నిలిపి వేయడం ఏఉద్యోగానికైనా వీక్లీఆఫ్, సెలవు అవసరం అలాంటి పోలీస్ ఉద్యోగంలో మాత్రం కుదరక మానసికంగా కృంగి పోతున్నారు. 24 గంటల ఉద్యోగం రోజంతా పనిచేసినా ఏదైన ముఖ్య సంగటన జరిగితే స్పాట్‌కు వెళ్లవలసిందే కనీసం వారానికోరోజు సెలవు ఇస్తే, వారు కూడా పిల్లా పాపలతో కుటుంబాలతో గడుపుతారు కాని అధికారులకు మాధిరిగా కుటుంబ సభ్యులు ఆలోచించలేరని కొందరు పోలీసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్జంట్ పని ఉందని సెలవు అడిగితే పై అధికారి కనికరిస్తేనే పనవుతుంది. లేకుంటే కుదరక పోవచ్చు ఏదైన ఏమర్జన్సి ఉంటే తిరిగి రావాల్సిన పరిస్థితులు ఒక పోలీసు అధికారి వర్తించడం బాధాకారం అంటున్నారు. వీఆర్ లో ఉన్న అధికారులకు జీతాలు మళ్లీ పోస్టింగ్ వచ్చే వరకూ ఇవ్వరు. ఇలాంటి సమయంలో జీవన విధానం కషటతరం అవుతుందని, ఎవరినైనా అప్పు అడగాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందని అంటున్నారు. ఇటివల ఎర్నలీవులు కూడా ఉపయోగ పడక పోవడం, పీఎఫ్ సోమ్ము కూడా డ్రా చేసుకునే అవకాశం లేక పోవడం పైగా సీపీఎస్ వల్ల 2004 తర్వాత ఉద్యోగం పోందిన వారికి పింఛన్ సౌకర్య లేక పోలీస్ ఉద్యోగడైనా భద్రత లేని జీవితంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.

**ఏమని వచ్చాం ఎలా బతుకుతున్నాం:**

ఇటివల కొందరి పోలీసుల తీరుతో టార్గెట్ల కారణంగా కేసులు పెట్టడం, ఛలానా కట్టించడం ఇదే పనైపోయిందని దీంతో పోతీసుల పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఎదురుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్య నేతల బందోబస్తులు, పండగలు పబ్బాలకు బందోబస్తులకు, నైటు రౌండ్లు వంటివి ప్లాన్ ప్రకారం ఉండాలే కానీ, ఒక ముఖ్యనేత ప్రచారానికి వస్తే మొత్తం పోలీసులంతా అక్కడకు వెళ్లడంవాళ్లకు కనీసం మంచినీళ్లు ఇచ్చే దిక్కు ఉండక పోవడం ఎండైన, వానైన, చలైనా నిలబడి డ్యూటి చేయాల్సి వస్తుందటున్నారు. అంతగొప్ప డ్యూటి చేసేవారికి కనీస సౌకర్యాలు ఏమీ లేకపోవడం వల్లే ఒత్తిల్లు పెరుగుతున్నాయని ఇది పోను పోను పోలీస్ ఉద్యోగస్థుల్లో చిరాకు పెంచుతోంది. ఎందుకని వచ్చాం ఎం చేస్తున్నాం ఎలా బతకాలనుకున్నాం, ఎలా బతుకుతున్నాం ఈ ఒత్తిడితో కొంత మంది అనారోగ్య పాలవుతుంటే మరి కొంత సున్నిత మనస్సులు మాత్రం అంతర్మధనం కు గురౌతున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను

# తనిఖీ చేసిన డీఐఈవో

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లా డీఐఈవో బి.సులోచనరాణి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 9.30 గంటలకు జూనియర్ కళాశాల పరిశీలన కోసం వచ్చిన డీఐఈవోకు కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు స్వాగతం పలికారు. గత సంవత్సరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రాష్ట్రంలోనే ప్రథమ మార్కులు సాధించిన కొండా సాయితేజ అనే విద్యార్థి డీఐఈవో సులోచనరాణికు బొకేను ఇచ్చి ప్రిన్సిపల్, అధ్యాపకులు స్వాగతం పలికారు. కళాశాలలో సిబ్బంది, విద్యార్థులతో నిర్వహించే అసెంబ్లీలో పాల్గొన్నారు. విద్యార్ధులకు తగు సూచనలు, సలహాలను ఆమె అందించారు. ఇంటర్మీడియట్ విద్యార్దులు ఇప్పటినుండే పరీక్షలకు సన్నద్దం కావాలని ఆమె తెలిపారు. గత సంవత్సరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలలో రాష్ట్రంలోనే అత్యధిక మార్కులు సాదించిన కళాశాల విద్యార్ది అయిన కొండా సాయితేజను పూలబొకేను అందించి డీఐఈవో విద్యార్థి అయిన సాయితేజను అబినందించారు. ఈ సందర్భంగా కళాశాలలో రికార్డులను పరిశీలించారు. కళాశాల నిర్వహణ పట్ల ప్రిన్సిపల్, అద్యాపకులను అభినందించారు.



# గురుకులం నుండి పారిపోయిన విద్యార్థిని

## సంఘటనపై అధికారుల విచారణ

**గూడూరు, నవంబర్ 4, ప్రభాతవార్త**

స్థానిక ఓ బిసి బాలికల గురుకుల విద్యాలయానికి చెందిన ఓ విద్యార్థిని అర్ధరాత్రి సిబ్బంది కళ్లుకప్పి పారిపోయిన సంఘటన వెలుగు చూసింది. గురుకులం నుండి వెళ్లిన ఈ బాలిక రోడ్డుపై ఉండగా గమనించిన కొందరు వ్యక్తులు ఆ బాలికను ప్రశ్నించి అదే రాత్రి తిరిగి గురుకులం వద్ద వదిలి వెళ్లినట్లు తెలిసింది. ఈ వ్యవహారాన్ని ఆలస్యంగా గుర్తించిన గురుకులం నిర్వాహకులు జరిగిన సంఘటన గురించి ఆ శాఖ ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చిన నేపథ్యంలో అధికారులు విచారణకు చర్యలు చేపట్టినట్లు తెలిసింది. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి గురుకులాన్ని సందర్శించిన ఓ అధికారి సంఘటన వివరాలు సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేసినట్లు తెలిసింది. విశ్వసనీయంగా తెలిసిన వివరాల ప్రకారం గూడూరు మండల కేం ద్రానికి సమీపంలో ఉన్న బిసి బాలికల గురుకుల విద్యాలయానికి చెందిన ఓ విద్యార్థిని ఈనెల 3న రాత్రి సమయంలో గురుకులం నుండి పారిపోయినట్లు తెలిసింది. ఆ రాత్రి మహబూబాబాద్ రోడ్డులో ఉన్న ఈ బాలికను ఆ మార్గంలో వెళుతున్న వ్యక్తులు గమనించి ప్రశ్నించడంతో తాను గురుకులం విద్యార్థినిగా చెప్పడంతో సదరు వ్యక్తులు బాలికను గురుకులం వద్దకు తీసుకువెళ్లి వదిలేసినట్లు సమాచారం. ఈ విశయం కాస్తా శుక్రవారం సాయంత్రం బయటకు పొక్కడంతో గురుకులం ఉన్నతాధికారుల ధృష్టికి వెళ్లినట్లు తెలిసింది. దీనిపై విచారణ చేపట్టినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఐఎస్ఎల్ విజయవంతానికి ప్రణాళిక సిద్ధం చేయాలి

**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఈనెల 28వ తేదీ నుంచి డిసెంబర్ ఒకటో తేదీ వరకు కిన్నెరసాని క్రీడా పాఠశాలలో నిర్వహించునున్న ఇంటర్ సొసైటీ స్పోర్ట్స్ లీగ్ (ఐఎస్ఎల్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఐటిడిఏ పిఓ గౌతమ్ పోట్రూ తెలిపారు. గురువారం ఐటిడిఏ పీఓ ఛాంబర్ నందు ఇంటర్ సొసైటీ స్పోర్ట్స్ లీగ్ క్రీడల నిర్వహణపై గిరిజన సంక్షేమ, ఎస్సి గురుకుల ఆర్సిఓ, విద్య, పంచాయతీ, విద్యుత్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి చేపట్టాల్సిన విదులపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 13 అంశాల్లో నిర్వహించనున్న ఈ క్రీడా పోటీలకు ఏడు సొసైటీల నుంచి 3500 మంది బాలురు బాలికలు ఈ స్పోర్ట్స్ కార్యక్రమంలో పాల్గొం టున్నారని ఆయన తెలిపారు. భోజన కౌంటర్లు వద్ద రద్దీ నియంత్రణకు కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. క్రీడాకారులకు వసతి సౌకర్యం కల్పనకు ఇన్చార్జిలను నియమించినట్లు చెప్పారు. వసతి కల్పనాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా మరమ్మత్తులు నిర్వహించి సిద్ధం చేయాలని చెప్పారు. మొబైల్ మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. క్రీడాకారులకు, రిఫరీలకు వేరు వేరుగా వసతి సౌకర్యం కల్పించాలని చెప్పారు. భోజనాలు వద్ద బారికేడ్లు, టెంట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. స్పోర్ట్స్ ఈవెంట్ క్యాలెండర్ తయారు చేయాలని ఆయన క్రీడల అధికారిని ఆదేశించారు. క్రీడా మైదానంలో విద్యుత్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, డిపిఓ రమాకాంత్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, గిరిజన సంక్షేమ శాఖ డిడి రమాదేవి, గిరిజన ఇంజనీరింగ్ ఈఈ తానాజీ, డిఈ రాములు, డీఈఓ సోమశేఖర శర్మ, ఎస్సీ గురుకుల ఆర్‌సీఓ ప్రత్యూష, క్రీడల అధికారి వీరు నాయక్, ఏటిడబ్ల్యూఓలు తదితరులు పాల్గొన్నారు.

# డీఆర్‌సీసీ వర్మీకంపోస్టు యూనిట్‌ను పరిశీలించిన చైర్‌పర్సన్

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 4 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం డీఆర్‌సీసీ డ్రై రిసోర్స్ కలెక్షన్స్ సెంటర్ పొడి వనరుల సేకరణ కేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, మూడో వార్డు కౌన్సిలర్ పరమేష్ యాదవ్‌లు పరిశీలించారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ అనుదీప్‌ల ఆదేశాల మేరకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. డీఎంఎఫ్ నిధులతో కోటి రూపాయల వ్యయంతో దీన్ని నిర్మించారు. మున్సిపాలిటీకి ఆదాయం చేకూరే విధంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. డీఆర్‌సీసీ ప్రాంగణంలో గ్రీనరీని పరిశీలించి వంగిపోయిన మొక్కలను కర్ర సహాయంతో నిలబెట్టాలని చుట్టూ పాదులు తీసి అడవిని తలపించే విధంగా మొక్కలు పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# టిప్పర్ ఢీకొని రేషన్ డీలర్ మృతి

**- కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే, రాజకీయ ప్రముఖులు**

**- ఏరియా ఆసుపత్రిలో మిన్నంటిన రోదన**

*మహబూబాబాద్, నవంబర్ 04, ప్రభాతవార్త:*

గత కొన్ని సంవత్సరాలుగా సివిల్ సప్లైలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని 23వ వార్డులో రేషన్‌డీలర్‌గా విధులు నిర్వహిస్తున్న ఇందిరాకాలనీకి చెందిన మార్నేని దామోదర్ (60) శుక్రవారం ఉదయం ఇంటి నుండి బయలుదేరి నెహ్రూసెంటర్‌లో ట్రాఫిక్ సిగ్నల్ పడడంతో ద్విచక్రవాహనంపై వస్తూ ఆగిపోయారు. ఈ క్రమంలోనే తహశీల్దారు కార్యాలయం నుండి అతివేగంతో వస్తున్న టిప్పర్ సిగ్నల్ వద్ద ఆగి ఉన్న మృతుడు దామోదర్‌ను ఢీకొనగా టిప్పర్ ముందుభాగంలోని టైరు క్రింద ద్విచక్రవాహనంతో పాటు దామోదర్ పడడంతో అతని చేయి పూర్తిగా నుజ్జునుజ్జయింది. ఈ



క్రమంలోనే అక్కడే ఉన్న ట్రాఫిక్ ఎస్సై, స్థానికులు వెంటనే టిప్పర్ టైరు క్రింద పడ్డ దామోదర్‌ను చికిత్స కోసం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ కొద్ది క్షణంలోనే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, గాయత్రి గ్రానైట్స్ జనరల్ మేనేజర్ శేరి ఈశ్వరప్రసాద్, ఇతర రాజకీయ పార్టీల నాయకులు, సివిల్ సప్లై అధికారులు, రేషన్ డీలర్లు, బంధుమిత్రులు ఆసుపత్రికి చేరుకొని మృతునికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అయితే మృతుడు మార్నేని దామోదర్ గత కొన్ని సంవత్సరాలుగా రేషన్ డీలర్‌గా పనిచేస్తూ ఈ ప్రాంత నిరుపేదలకు తన వంతు సహాయం అందించేవారని, సమయానికి డబ్బులు లేకున్నా రేషన్ బియ్యాన్ని ఇచ్చేవారని, అతని ద్వారా సహాయం పొందిన స్థానికులు కంటతడి పెడుతూ



బోరున విలపించారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఎటు చూసినా అతనిపై మమకారం, ప్రేమ అనురాగాలు ఉన్న ప్రజలంతా పెద్ద సంఖ్యలో చేరుకొని మృతుని చివరిచూపు చూసి రోదించారు. ఈ సంఘటనపై పట్టణ సిఐ సతీష్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దామోదర్‌ను ఢీకొన్న టిప్పర్‌తో పాటు డ్రైవర్‌ను పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకొన్నారు. మృతుడు దామోదర్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

## అక్రమ డిప్టేషన్‌లను రద్దు చేయాలి

*నల్లబెల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త*

అక్రమ డిప్టేషన్‌లను రద్దు చేయాలని కోరుతూ జిల్లా విద్యాధికారి కార్యాలయంలో సూపరిండెంట్ చక్రవర్తికి వినతిపత్రం అందజేసినట్లు ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ నల్లబెల్లి మండలంలోని కొండాపురం ఏజెన్సి ప్రాంతంలో పాఠశాలలో 70మంది ఆదివాసి గిరిజన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలపై ఆధారపడి విద్యను కొనసాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కొంత మంది నాయకుల అండదండలతో ఇక్కడ పనిచేస్తున్న హింది పండిట్ క్రిష్ణ ఆదివాసీ గిరిజన హరిజన విద్యార్థులకు బోధించడం ఇష్టం లేదని డిప్టేషన్ ద్వారా మండల కేంద్రంలోని జడి ప్రహెచ్ఎస్ పాఠశాలలో హింది పండిట్ ఉన్నప్పటికి పంపించడంలో అధికారుల ఆంతర్యం ఏమిటని ఆయన పేర్కొన్నారు. ఇలా ఆదివాసీ గిరిజన, హరిజన విద్యార్థుల పట్ల వివక్షత చూపడం బాదాకరమని వెంటనే డిప్టేషన్‌ను రద్దు చేసి హింది పడిట్ క్రిష్ణను కొండాపూర్ పాఠశాలలో కొనసాగించాలని లేని పక్షంలో విద్యార్థుల పక్షాన ధర్నా కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజయ్, శరత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సర్వీస్ రిజిస్టర్ల పరిశీలన

*చెన్నారావుపేట, నవంబర్ 4, ప్రభాతవార్త*



ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంబందించిన సర్వీస్ రిజిస్టర్ల ప్రక్రియ శుక్రవారం చేపట్టారు. స్థానిక చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రజిని ఆధ్వర్యంలో పరిశీలన కొనసాగించారు. త్వరలో ఉపాధ్యాయులకు సంబందించిన పదోన్నతులు నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులకు సంబందించిన సర్వీస్ బుక్‌లోని వివరాలన్నింటిని పరిశీలించారు. వీటితో పాటే ఉపాధ్యాయుల వివరాలన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఎలాంటి తప్పిదాలు తగు సమాచారం ఉన్న ముందస్తుగా సరి చేసుకోవాలని సూచించారు. దీనిపై ఎలాంటి సందేహాలు, అనుమానాలు ఉన్నా ప్రణాళికంగా పరిశీలించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, రవి, తిరుపతిరెడ్డి, విజేందర్, రియాజోద్దిన్, ఆజాం, రమేష్, ప్రకాష్, బ్రహ్మాచారి, హరి, ఎంఆర్‌సి సిబ్బంది అశోక్, స్వప్న, యాదగిరి, సిఆర్‌పి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నిషేదిత ప్లాస్టిక్ విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు

**మట్వాడా సీఐ సీ.హెచ్. రమేష్**

*వరంగల్ క్రైం నవంబర్ 4ప్రభాతవార్త:*



ప్రభుత్వం నిషేధిత ప్లాస్టిక్ విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు మట్వాడా ఇన్స్‌పెక్టర్ సీ.హెచ్ రమేష్ కేసు నమోదు చేసినట్లు శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ బీట్ బజార్ లోని జై భవాని మార్కెటర్స్ యజమాని అయినటువంటి శివరాం అతని షాపులో ప్రభుత్వ నిషేధిత ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్స్, కవర్స్ అమ్ముతున్నట్లుగా నమ్మదగిన సమాచారంతో రైడ్ చేసి సుమారు ఇటువైఐదు వేల నిషేధిత సరుకును స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా ప్రభుత్వ నిషేధిత వస్తువుల అమ్మకాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం నిదితులపై శాఖాపరమైన కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మట్వాడ ఎస్సై సాయిప్రసన్న, కార్పోరేషన్ హెల్త్ ఆఫీసర్ డా.రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా చేయాలి

*దుగ్గొండి, నవంబర్ 4, ప్రభాతవార్త*



విద్యుత్‌ను సరఫరా చేయాలని మండలంలోని తిమ్మంపేట ఎస్సీ కాలనీలో శుక్రవారం ప్రధాన రహదారికి అడ్డంగా ఎడ్లబండి పెట్టి మహిళలు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా కత్తి రమేష్ మాట్లాడుతూ గత నెల రోజుల నుండి ఎస్సీ కాలనికి విద్యుత్ సరఫరా చేయడం లేదన్నారు. దోమలతో అనేక ఇబ్బందులు పడుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. విషజ్వరాలతో, పాములతో తేళ్లతో భయంతో రాత్రి వేళల్లో గడుపుతున్నామన్నారు. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ అదికారులు సరఫరా చేసి ఆదుకోవాలన్నారు. ఈ ధర్నాలో గ్రామస్తులు కత్తి శివకుమార్, ఈదుల గణేష్, కత్తి పెద్ద నర్సయ్య, కత్తి రాజు, దొమ్మటి సరోజన, ఈదుల పుష్ప, మౌనిక, సుమలత, ఎలుదొండ శ్రీనివాస్, రేణుక, ఎల్లపాప, కత్తి స్వరూప, నల్లబెల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### టీఆర్ఎస్ నాయకునిపై కత్తితో దాడి

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 04, ప్రభాతవార్త:*



మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బేతోలు ప్రాంతానికి చెందిన అధికార టీఆర్ఎస్ పార్టీ నాయకులు, దివ్యాంగులు, మాజీ వార్డు సభ్యులు ఎడబోయిన సత్యనారాయణపై శుక్రవారం అదే ప్రాంతానికి చెందిన కొంతమంది అధికార పార్టీకి చెందిన నాయకులు కత్తితో దాడి చేయగా అతని కడుపుపై తీవ్ర గాయాలు కావడంతో వెంటనే స్థానికులు చికిత్స కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పీటీసి జిన్నారెడ్డి పద్మజా వెంకటేశ్వర్లు ఆసుపత్రికి చేరుకొని గాయపడిన సత్యనారాయణను జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్కడే ఉన్న వైద్యులను మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

### ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక రైతు ఆత్మహత్య

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు4, ప్రభాతవార్త:*



ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్టేషన్‌ఘన్‌పూర్ మండలం సముద్రాల గ్రామంలో శుక్రవారం జరిగింది. సీఐ రాఘవేందర్ కథనం ప్రకారం సముద్రాల గ్రామానికి చెందిన చిలువేరు బాపురాజు(35)కు రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, అదనంగా ఐదు ఎకరాల భూమిని కౌలుకుతీసుకుని వ్యవసాయం చేస్తున్నాడన్నారు. ఈసంవత్సరం వర్షాలు అధికంగా కురవడంతో పంట దిగుబడి సరిగా రాకపోవడంతో అదేవిధంగా గతేడాదికూడా వ్యవసాయంపై పెట్టిన పెట్టుబడికూడా రాలేదని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో మనోవేదనకు గురైన బాపురాజు శుక్రవారం ఉదయం తన భార్యకోమల బయటకువెళ్లిన సమయంలో ఇంట్లో ఉన్నటువంటి ఖడ్గం అనే పురుగుల మందుతాగి ఇంట్లో పడిపోయాడన్నారు. బయటి నుంచి ఇంట్లోకి వచ్చిన భార్యకోమల బాపురాజుపరిస్థితి గమనించి వెంటనే 108కు ఫోన్‌చేయగా ఆంబులెన్స్‌లో ఎంజీఎంకు తీసుకవెళ్లుతుండగా మార్గమధ్యంలో మృతిచెందాడన్నారు. మృతుడి భార్య కోమల ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎంజీఎంకు తరలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు.

## గంటా రవికుమార్‌ను పరామర్శించిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు

*ప్రభాతవార్త, పోచమ్మమైదాన్*

తూర్పు నియోజకవర్గంలోని బీజేపి నాయకులు గంటా రవికుమార్‌కు ఇటీవల ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో కాలుకు సర్జరీ జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బీజేపి నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు స్వయంగా ఆయన నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య క్షేమ సమాచారం తెలుసుకొని ఆప్యాయంగా పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపి ముఖ్య నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

**-బిజెపి జిల్లా నాయకులు కుందూరు మహేందర్‌రెడ్డి**

**రాయపర్తి, నవంబర్ 4, ప్రభాతవార్త**



వర్ధన్నపేట మండలంలోని అన్ని గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని బిజెపి జిల్లా నాయకులు కుందూరు మహేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 22న సెంటర్లను ఓపెన్ చేస్తున్నామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం చేయడం శోచనీయం అన్నారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా వరి కోతలు సగం వరకు పూర్తి అయ్యాయి. ఈ నాలుగైదు రోజులలో మరింత ముమ్మరం కానున్నాయని అన్నారు. సర్కార్ సెంటర్లు ఇంకా ఓపెన్ కాకపోవడంతో రైతులు అగ్గువకు, సగ్గువకు ధాన్యాన్ని ప్రయివేటుకు అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రైతుల సంక్షేమమే ద్యేయమని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుఎత్వం ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఇప్పటికే అకాల వర్షాలతో సతమతమైన రైతులు వరికోతలు కోయించుకునేందుకు నాలుగు విల్లర్ యంత్రాలు, ట్రాక్ మిషన్ యంత్రాలు వాడుతుండడంతో కోత ఖర్చులు రెట్టింపు అయి తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కనీసం సర్కారు మద్దతు ధర అయినా పొందుదామని అనుకుంటే కొనుగోలు కేంద్రాలు ఇప్పటి వరకు ఓపెన్ అయిన దాఖలాలు లేవు. రైతుల గోడును దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా సెంటర్లను వెంటనే ఓప్‌న్ చేయాలని బిజెపి జిల్లా నాయకులు కుందూరు మహేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పరకాల వార్త

## చౌటపల్లిలో ఉచిత పశువైద్యశిబిరం

**పర్వతగిరి, నవంబర్ 4, ప్రభాతవార్త**



జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో పర్వతగిరి మండలంలోని చౌటపల్లి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఏ ఈవో డా. రఘుబాబు, వర్ధన్నపేట వీహెచ్‌ఏడీ డా.యాకుబ్‌రెడ్డి, స్థానిక పశువైద్య అధికారి డా.నరేష్ పాల్గొని పశువులకు గర్భ కోశ వ్యాది, ఎదకు రాని పశువులకు చికిత్స చేయడం జరిగింది. పశువైద్య శిబిరంలో జేవీవో అమరావతి, గోపాల మిత్ర బృందం, రఘువీర్, ఉపేందర్, కుమారస్వామి, లక్ష్మణ్, వెంకన్న, సర్పంచ్ ఎంపిటిసి రైతు సమన్వయ కమిటీ అద్యక్షుడు మాధవరావు, శ్రీనివాస్, రాజు, పాడి రైతులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

**పర్వతగిరి, నవంబర్ 4, ప్రభాతవార్త**



పర్వతగిరి మండల కేంద్రంలో ఎమ్మెల్యే అరూరి రమేష్ ఇటీవల అమెరికాలో మరణించిన పిన్నింటి సుధీర్‌రావు దశదిన ఖర్మలో, ఎనిమిది మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను గడపగడపకు తిరిగి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కమలాపంతులు, తహసీల్దార్ అజ్మీర కోమి, మాజీ జడ్పిటిసి మేడిశెట్టి రాములు, ఫ్యాక్ స చైర్మన్ మనోజ్‌గౌడ్, జిల్లా కోఆప్టేడ్ సభ్యులు మహ్మద్ సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి

**రాయపర్తి, నవంబర్ 4, ప్రభాతవార్త**

మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన పిన్నింటి వెంకట్రావు, రిటైర్డ్ టీచర్ భవిరిశెట్టి యాదగిరి, ఇటీవల అనారోగ్యంతో మరణించగా



శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోదాటి దయాకర్ పాల్గొన్నారు.

## కన్నుల పండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు. అదేవిధంగా సాయంత్రం ప్రతిశుక్రవారం నిర్వహించే సంధ్యాహారతి కార్యక్రమాన్ని అర్చక స్వాములు వైభవోపేతంగా నిర్వహించారు.

## అట్టహాసంగా శ్రీ మహాలక్ష్మీ యాగం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:**



అహోబిల మఠం శ్రీలక్ష్మీ నరసింహాస్వామి సన్నిధిలో అట్టహాసంగా క్షీరాబ్ధిద్వాదశి ప్రయుక్త ధన్వంతరి నరసింహ సహిత మహాలక్ష్మీ యాగం గురువారం ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. మూడు రోజులు పాటు సాగే ఈ యాగంలో మొదటి రోజు ఆయుష్య హోమం, రెండవ సుదర్శన హోమం, మూడవ రోజు శ్రీ లక్ష్మీనరసింహ మూల మంత్ర హోమం జరుగనున్నదని అన్నారు. ఈ సందర్భంగా ఆలయం ప్రధాన అర్చకులు డాక్టర్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. ధర్మమార్గాన్ని దాని విశిష్టతను యువతలో పెంపొందించినట్లయితే భవిష్యత్‌లో కొంతవరకైనా సమాజంలో ధర్మం నిలబడుతుందని అహోబిలం పీఠాధిపతుల సూచన మేరకు ఇప్పటికే ఉభయ తెలుగు రాష్ట్రాలలో పలు ప్రాంతాలలో ధర్మరక్షణ కొరకు వాలంటీర్‌లను నియమించి సేవలందిస్తున్నామని, ఇంకా భక్తులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ధర్మ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, గ్రామ గ్రామన కార్తీక దీపోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నామని అన్నారు. అంతేకాకుండా కార్తీక మాసం శివ కేశవులకు ప్రీతి పాత్రమైనదని, ఇంత మంచి రోజులలో ప్రతి ఒక్కరూ భగవంతుని సన్నిధిలో జరిగే ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో పాల్గొనే విధంగా భద్రాచలం ఆహోబిల మఠంలో ఏర్పాట్లు చేశామని, అంతే కాకుండా కార్తీకమాసాన్ని పురస్కరించుకొని జరుగుతున్న శ్రీమహాలక్ష్మీ యాగ విశిష్టతను గురించి భక్తులకు తెలియజేశారు. కావున అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ మూడు రోజుల పాటు సాగే యాగంలో పాల్గొని నరసింహుని కృపాకటాక్షములకు పాత్రలు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్ శర్మ, పవన్ కుమార్ శర్మ, వేదపండితులు శ్రీనివాస్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ దపంతులు

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**



గ్రేటర్ వరంగల్ జిల్లాలో శుక్రవారం 23వ డివిజన్ కొత్తవాడలోని పద్మశాలి కమ్యూనిటీ హాల్‌లో కీర్తి శేషులు తౌటం సత్తెమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నగర మేయర్ గుండు సుధారాణి, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ యెలుగం శ్రీనివాస్, యెలుగం చిన్న భద్రయ్య, యెలుగం చిన్న కొమురయ్య, యెలుగం పెద్ద భద్రయ్య, మాటేటి రాములు, డాక్టర్ లింగమూర్తి, కటకం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితునికి ఆర్ధిక సాయం

**నడికూడ, ప్రభాతవార్త:**

నడికూడ మండల కేంద్రంలో ఎడ్ల బండి ప్రమాదంలో ఒజ్జేల మల్లేష్‌కు గాయాలయి అతని కుమారుడు మరణించగా మల్లేష్ స్నేహితులు 2003-04 పదవ తరగతి బ్యాచ్ పరామర్శించి 10 వేల రూపాలయలు ఆర్ధిక సాయం అందించారు. ఆపదలో ఆదుకునే స్నేహితులు ఉండడం గర్వకారణమని ఈ సందర్భంగా వారిక కృతజ్ఞతలు తెలిపారు.

## కంపెనీస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ఏరియా కార్పోరేట్ జట్టు ఘన విజయం

**కొత్తగూడెం స్పోర్ట్స్, నవంబర్ 4 - ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ బెల్లంపల్లి ఏరియా గోలేటిలో ఈ నెల 2,3 తేదీల్లో గోలేటిలో జరిగిన కంపెనీస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో కొత్తగూడెం ఏరియా కార్పోరేట్ జట్టు శ్రీరాంపూర్ ఏరియా జట్టుపై ఘన విజయం సాధించారు. ఇందుకు సంబంధించిన ఏరియా జీఎం జక్కం రమేష్, ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లకు ఫుట్‌బాల్ క్రీడాకారులు కృతజ్ఞతలు తలెఇఆపరు. టీం కెప్టెన్, సభ్యులు వెంకటేశ్వర్లు, ఎస్‌కే గులాంగౌస్, రాజ్‌కుమార్, సీహెచ్ శ్రీనివాస్, అశోక్, కే.అశోక్, రత్నకుమార్, అశోక్, కే.శ్రీనివాస్, సునీల్, టీం మేనేజర్‌లు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు4, ప్రభాతవార్త:**

ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాలపట్ల విద్యార్థిని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, లేదంటే జీవితంలో అనేక కష్టనష్టాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఉంటాయని సుబేదారి సీఐ అన్నారు. శుక్రవారం కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సైబర్‌నేరాలు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సీఐ ఎం.ఎ.సుకూర్ పాల్గొని మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సైబం నేరగాళ్లు అనేక నేరాలకు పాల్పడుతున్నారని, మనకు తెలియకుండానే మన నెంబర్లు తెలుసుకుని లాటరీ వచ్చిందని, బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నామని బ్యాంక్ అకౌంట్ చెప్పమని, ఓటీపీ చెప్పమని సైబర్ నేరాలు జరుగుతున్నాయని వీటిపట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, సుబేదారి




ఎస్ఐ రవికిరన్, ఎన్ఎస్ఎస్ విభాగం అధికారులు డాక్టర్ కనకయ్య, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోద్, డాక్టర్ పుల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడిటోరియంలో పీడీఎస్‌యు బహిరంగసభ

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు4, ప్రభాతవార్త:**




పీడీఎస్‌యు రాష్ట్ర మూడవ మహాసభల సందర్భంగా హన్మకొండలోని ఏకశిల పార్కునుంచి పీడీఎస్‌యు రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో వేలాదిమంది విద్యార్థులతో ప్రదర్శన ర్యాలీని యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆడిటోరియం వరకు నిర్వహించిన అనంతరం ఆడిటోరియంలో బహిరంగసభకు పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు మామిడికాయల పరుశరాం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ హరగోపాల్ హాజరై మాట్లాడుతూ నూతన జాతీయ విద్యావిధానం పేరుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పనికిమాలిన సిలబస్‌ను విద్యారంగంలో ప్రవేశపెడుతన్నారని, సమాజాభివృద్ధికి ఉపయోగపడని విద్యావిధానం ఎందుకని ప్రశ్నించారు. అన్నిరంగాల్లో అమెరికాను ఆదర్శంగా తీసుకుంటున్న దేశపాలకులు కామన్ విద్యావిధానం అమలు చేయడంలో ఎందుకు వెనుకాడుతున్నారని ప్రశ్నించారు. యూనివర్శిటీలో సామాజిక సమస్యలపై పరిష్కారం చూపే మేధోపరమైన చర్చలు జరగడం లేదని ఇది సమాజానికి మంచిది కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.సంధ్య, కె.గోవర్ధన్, ఆరెల్లి కృష్ణ, ఎం.రామకృష్ణ, యు.గనిరాజు, విజయ్‌కన్నా మాట్లాడారు. కార్యక్రమంలో నాగరాజు, రాకేష్; మంజుల, గణేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## పోడుభూములు ఇప్పిస్తానన్న దళారులను నమ్మొద్దు

**శాయంపేట, నవంబరు4, ప్రభాతవార్త:**

మండలంలోని కొందరు వ్యక్తులు పోడుభూములు ఇప్పిస్తామని సూర్యానాయక్ తండా, గంగిరేణిగూడెం, సాదానపల్లి, కాట్రపల్లి, నూర్జహాన్‌పల్లి గ్రామాలకు చెందిన ప్రజలకు ఆశలు చూపిస్తున్నారని, మోసపోవద్దని తమ దృష్టికి వచ్చిందని ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరికైన డబ్బులు ఇస్తే వారి నుంచి తిరిగి తీసుకోవాలన్నారు.దరఖాస్తు చేసుకున్న వారిలో 90శాతం మంది నకిలీవేనని అన్నారు.ఎవరైనా డబ్బులు అడిగితే పోలీసులను సంప్రదించాలన్నారు. దళారులకు నమ్మి డబ్బులు ఇచ్చిన భూమి రాదని, మీ డబ్బులుకూడా రావని, అత్యాశకు పోవద్దని, గ్రామ ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.

## పోడు భూముల సర్వేపై పర్యవేక్షణ

**నల్లబెల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త**



మండలంలోని గోవిందాపురం పరిధిలో పోడు భూముల సర్వేను స్థానిక ఎంపిటిసి, ఎస్‌డిఎల్‌సి సభ్యుడు దేవునాయక్ పర్యవేక్షించారు. పోడు భూముల సర్వే పారదర్శకంగా ఉండాలని ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చూడాలని ఆయన అధికారులను కోరారు.ఎఫ్ఆర్‌సి కల్తి సుభాష్, అటవీశాఖాధికారి శోభన్, పంచాయతీ కార్యదర్శి శాంత, స్థానికులు, ఆగబోయిన సాంబయ్య, కమిటీ సభ్యులు సురేందర్, హరీష్, రవి, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే అన్నివర్గాలకు న్యాయం

**శాయంపేట, నవంబరు4, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్‌పార్టీ మండల యువజన నాయకులు మారెపల్లి కట్టయ్య అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎందరో విద్యార్థులు ప్రాణత్యాగాలు చేసుకుంటుంటే చలించిపోయిన కాంగ్రెస్‌పార్టీ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రంకోసం కృషి చేయడం ద్వారా తెలంగాణ ఏర్పడితే సీఎం కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం చూస్తాడని, కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం కాయం అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుపూర్తిగా విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు. ప్రజాసమస్యలకోసం కాంగ్రెస్‌పార్టీ నిరంతరం అండగా ఉంటుందనా న్నరు. 2023సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతీ ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషిచేయాలని పిలుపునిచ్చారు.

## ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్నెస్ సెంటర్ శిక్షణను పరిశీలించిన అధికారులు

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**



ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్నెస్ సెంటర్స్ హైదరాబాద్ పీవో డీటీటీ, జీఎంహెచ్ నందు జరుగుతున్న శిక్షణను డిస్ట్రిక్ ట్రేయినింగ్ టీమ్ ఆధ్వర్యంలో ఐఈసీ అధికారి వి.రవికుమార్ పరిశీలించారు. డాక్టర్ కే.లలితాదేవి ప్రాజెక్ట్ ఆఫీసర్ జిల్లా శిక్షణా కేంద్రం వారు శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గురించి అసంక్రమిక వ్యాధుల ప్యాకేజీ గురించి అందులో అందజేయబడు సేవల గురించి వివరించారు. జిల్లాలో 635 మంది ఆశాలకి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఈసీ అధికారి మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమం ఏర్పాట్లు, బాగున్నవని, ఆశా కార్యకర్తలు ప్రజలందరికీ నాణ్యమైన సేవలను అందించుతూ, అవసాన దశలో ఉన్న వారిని తక్కువ చేర్చుకుని, ఆత్మీయస్పర్శను, స్వాంతన, మానసిక ధైర్యం కలిగించాలని, ఆరోగ్య సిబ్బందిత ఖర్చులను తగ్గించి జీవితకాల ప్రమాణం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.కే.లలిత, ప్రాజెక్టు ఆఫీసర్ డీటీటీ వి.రవికుమార్, ఐఇసీ అధికారి వి.అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**దుగ్గొండి, నవంబర్ 4, ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన నల్లబెల్లి రమ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతురాలి కుటుంబానికి భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు. భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సోడ రంజిత్‌కుమార్ ఎలా మృతిచెందారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శివరాత్రి కుమారస్వామి, కార్యదర్శి మామునూరి విఘ్నేశ్వర్, కోశాధికారి సంకటి నరేష్, కార్యవర్గ సభ్యులు పోశాల నాగరాజు, మేక సుమన్, నరేష్, గణేష్, నవీన్, విజేందర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఏలకు ట్యాబ్ ఆపరేటర్లకు పుస్తకనిర్వాహణపై శిక్షణ

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**



గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ సమావేశ మందిరంలో ఖరీఫ్ సీజన్‌కు గాను నిర్వహించబోతున్న 52 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబందించిన వీవోఏలకు ట్యాబ్ ఆపరేటర్లకు పుస్తక నిర్వాహణ, ఓపీఎంఎస్ డేటా ఎంట్రీపైన శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన అడీషనల్ కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు సంబందించిన వారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అలాగే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో, డీయస్‌వో, డీయమ్, డీపీఎం, ఏపీఎం, సీసీలు, ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

## కార్మికుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

**దుగ్గొండి, నవంబర్ 4, ప్రభాతవార్త**



భవన నిర్మాణ కార్మికులు హక్కుల సాధన కోసం నిరంతరం చేయి చేయి కలిపి ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బోల్ల సాంబయ్య అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మహాసభ జరిగింది. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి ఇటీవల మృతిచెందిన అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు ఉపయోగపడని నాలుగు చట్టాలను తెచ్చారన్నారు. వాటిని వెంటనే ఉప సంహరించుకునే విధంగా చేయాలన్నారు. అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూమ్‌లు ఇవ్వాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన కార్మికులకు రూపాయలు ఐదు వేల పెన్షన్, చదువుకునే విద్యార్థులకు ఉపకార వేతనం ఇవ్వాలన్నారు. ఈ నెల 8న మహబూబాబాద్‌లో జరిగే మూడో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలకు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడిగా బోల్ల కొమురయ్య, ప్రధాన కార్యదర్శి బొజ్జ సంపత్, ఉపాధ్యక్షులు అలువాల రమేష్, నలుగూరి భాస్కర్, సహాయ కార్యదర్శి మాదాసి శ్రీను, జినుక సుధాకర్, కోశాధికారి లింగమూర్తి, కమిటీ సభ్యులు దయాకర్, వడ్డెపెల్లి రాజన్న, రాజులను ఎన్నుకున్నారు.

## బాదిత కుటుంబాన్ని పరామర్శించిన ఫర్టిలైజర్ అసోసియేషన్

**చెన్నారావుపేట, నవంబర్ 4, ప్రభాతవార్త**

మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో బాదిత కుటుంబాన్ని ఫర్టిలైజర్ అసోసియేషన్ మండల బాధ్యులు పరామర్శించారు. గ్రామానికి చెందిన ఫర్టిలైజర్ యజమాని నిలిగొండ సూరయ్య తల్లి ఎల్లమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్ సీడ్స్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్షులు మహ్మద్ సుభాన్ ఆధ్వర్యంలో గ్రామానికి చేరుకొని ఆమె మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు గుండం రామకృష్ణ, గౌరవ సలహాదారు దశరథం, కార్యదర్శి యాదగిరి, మహ్మద్ జానిమియా, లింగాల సుధాకర్, రాగం దేవేందర్, గురునాధం, బుర్రి మోహన్, సురేష్, విజేందర్, సంతోష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

# నకిలీ విత్తనాలతో మోసపోతున్న రైతులు



నల్లబెల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త

1262 నెంబర్ గల నకిలీ విత్తనాలతో కొంత మంది రైతులు నష్టపోయారని వరంగల్ జిల్లా రైతు కూలీ సంఘం ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు పేర్కొన్నారు. మండలంలోని మూడుచెక్కలపల్లి గ్రామంలో రైతులు సుమారు వంద ఎకరాలలో 1262 నెంబర్ గల విత్తనాలతో వరి పంటలు పండించగా ఇప్పటి వరకు ఏపుగా పెరిగిన వరి పొలం ఈ నకిలీ విత్తనాల చేత పొట్టకు రాకపోవడంతో పాటు పండు బారడం ఎర్రబారడం గొలుసు దశలో నల్లి రోగంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని వరి పంటను సందర్శించిన ఈసంపెల్లి బాబు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రైతు సంఘం ఆద్వర్యంలో మిగతా పంటలను పరిశీలించడం జరిగిందన్నారు. వెంటనే సంబందిత నకిలీ విత్తనాల కంపెనీపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకొని ఎకరాకు 50వేల రూపాయల నష్టపరిహారాన్ని అందించాలని లేని పక్షంలో నష్టపోయిన రైతులకు అండగా రైతు సంఘం ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కడియాల వీరాచారి, ఇస్లావత్ నెహ్రూ, రవి, కోటి, సమ్మయ్య, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత విగ్రహాన్ని ద్వంసం చేయడం హేయమైన చర్య

నెక్కొండ, నవంబర్ 4, ప్రభాతవార్త



ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఆశాజ్యోతి డా.బీఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఉన్నత వర్గ విభేదాలతో, రాజకీయ కక్షలతో అంబేద్కర్ విగ్రహాన్ని ద్వంసం చేయడం హేయమైన చర్య అని మాదిగ హక్కుల దండోర రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి యాకయ్య అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా అధ్యక్షులు బొట్ల రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న వారికి గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు కాగిత ప్రసాద్, జిల్లా నాయకులు వేల్పుల అంజనేయులు, మండల నాయకులు దంతాల శ్యామ్, కందిక రాజు, ఈదునూరి రాజశేఖర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

చెన్నారావుపేట, నవంబర్ 4, ప్రభాతవార్త



మండలంలోని అమీనాబాద్ గ్రామంలో బాదిత కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి శుక్రవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన సముద్రాల రాములమ్మ అనే వృద్ధురాలు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని ఆమె మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో పిసిసి సభ్యులు రంజిత్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్, నెక్కొండ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, సాంబయ్యగౌడ్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, కిసాన్ సెల్ అద్యక్షుడు లక్ష్మణ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమిరొద్దిన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బిక్షునాయక్, యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షులు హరీష్, ఉపసర్పంచ్ లింగస్వామి, మేడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నెక్కొండ, నవంబర్ 4, ప్రభాతవార్త

మండలంలోని అమీన్‌పేట గ్రామ సర్పంచ్ గరికపాటి హనుమంతరావు సతీమణి గరికపాటి భూలక్ష్మి ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించగా వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల అధ్యక్షులు బక్కి అశోక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, సీనియర్ నాయకులు కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, కొల్లి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భవన కార్మికుల పొట్టకొడుతున్న మోడి ప్రభుత్వం



భవన నిర్మాణ కార్మికుల హక్కుల పట్ల కొత్త చట్టం తీసుకొచ్చి ఆ కార్మికుల పొట్టను కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోడి పొట్టకొడుతున్నారని సిఐటియు మండల కార్యదర్శి కడియాల మనోహర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఈ నెల 8న మహబూబాబాద్ పట్టణంలో జరిగే తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల మహాసభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులు లేకుండా చేస్తూ కొత్త చట్టం తీసుకువచ్చి ఈ చట్టాల ద్వారా కార్మికుల జీవితాలు బజారున పడేవిధంగా మోడి ప్రభుత్వం చేయడం బాదాకరమన్నారు. పెరిగిన ధరలకు రోజువారి కూలీకి పోయి బ్రతికే పరిస్థితి లేకుండా పోయిందని ప్రమాధాలు జరిగినప్పుడు ప్రాణాలు పోతే నష్టపరిహారం ఇవ్వకుండా బాదితులకు చేయూతనివ్వకుండా చేయాలని బిజెపి ప్రభుత్వం చూస్తుందని ఆయన దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, కార్మికుల పొట్టకొట్టడమే అవుతుందన్నారు. ఈ చట్టాలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్త కార్మిక సంఘాలను సమీకరించి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 8వ మూడో రాష్ట్ర మహాసభలను ఏర్పాటు చేయడం జరిగిందని దీనికి అన్ని కార్మిక వర్గాలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ మండల అధ్యక్షులు క్యాతం మొగిళి, కార్యదర్శి గాజుల ప్రభాకర్, కోశాధికారి రాజమౌళి, నాయకులు చింత వెంకన్న, బయ్య కుమార్, లక్ష్మీనారాయణ, లింగయ్య, సమ్మయ్య, కోటి, రమేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు అరికట్టేందుకు ప్రజలకు అవగాహన



నల్లబెల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త

ఇటీవల సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాలను నిర్మూళించడంతో పాటు అరికట్టేందుకు పోలీస్‌శాఖ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించినట్లు స్థానిక ఎస్ఐ నార్లాపురం రాజారాం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శుక్రవారం పోలీష్‌శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాల నివారణపై స్థానికులచే భారీ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఫేస్‌బుక్, వాట్సాప్‌ల ద్వారా అపరిచిత నెంబర్ల ద్వారా ఫోన్ కాల్స్ వస్తే వాటిని లిఫ్ట్ చేయకుండా ఉండాలని ఆయన సూచించారు. అదేవిధంగా అబద్దపు ఫోన్ కాల్స్ ద్వారా మీకు లాటరీ తగిలిందని మీరు ముందుగా డబ్బులు డిపాజిట్ చేస్తే ఆ లాటరీ డబ్బులు మీ బ్యాంక్ అకౌంట్లో వేస్తామని నమ్మించి ఎవరైనా వ్యక్తిగత వివరాలు అడిగి నట్లయితే వివరాలను తెలపకుండా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు. 1930 నెంబర్‌కు ఫోన్ కాల్ చేయడం ద్వారా సైబర్ నేరస్తుల బ్యాంక్ అకౌంట్లను ఆపి వేసి మీ డబ్బులను మీ అకౌంట్లోనే ఉండేవిధంగా రక్షించడం జరుగుతుందన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి వ్యక్తిగత సమాచారాన్ని తెలియజేయకుండా ఉంటే చాలా మంచిదని ఈ నేపథ్యంలో సైబర్ నేరాలను నివారించడం జరుగుతుందన్నారు. కొంత మంది మోసం చేస్తే వ్యక్తులు పేరుగాంచిన ఇన్సురెన్స్, ఫైనాన్స్ కంపెనీల పేర్లు వాడుకుంటూ ఆ పేర్లతో మీకు ఫోన్ కాల్ చేసి ఫైనాన్స్‌తో పాటు ఇన్సురెన్స్ ఇప్పిస్తామని మీరు ముందుగా డిపాజిట్ చేయండని మోసం చేస్తారు. అలాంటి వాటిని సైతం నమ్మి మీ బ్యాంక్ అకౌంట్ నెంబర్ ఆధార్ నెంబర్ వివరాలను తెలియజేయకూడదని ఆయన సూచించారు. ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే గంట లోపు పరిష్కరించబడటంతో పాటు సైబర్ నేరాల నుండి రక్షించబడుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనావాసాలలో రక్తపింజర సర్పం ప్రత్యక్షం ఫారెస్ట్ అధికారులకు అప్పగింత

నల్లబెల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త

మండల కేంద్రం శివారులోని వ్యవసాయ కేంద్రాల్లోని జనావాసాల మద్యకు వచ్చిన రక్తపింజర అనే సర్పాన్ని పట్టుకొని పోలీసుల ద్వారా ఫారెస్ట్ అధికారులకు అప్పగించిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం మండల కేంద్రం సమీపంలో ఉన్న పత్తిచేను నుండి జనావాసాలకు వచ్చిన రక్తపింజర అనే సర్పాన్ని మండల కేంద్రానికి చెందిన పిట్టల రమేష్ అనే వ్యక్తి దైర్య సాహసాలతో చాకచక్యంగా పట్టుకొని స్థానిక ఎస్ఐ నార్లపురం రాజారాం ద్వారా ఫారెస్ట్ సెక్షన్ అధికారి సోమ్లానాయక్‌కు బస్తాసంచిలో వేసి అప్పగించారు. అనంతరం విష సర్పంగా పేర్కొన్న అటవీశాఖాధికారులు ఈ రక్తపింజరను అడవిలో వదిలివేయడం జరుగుతుందన్నారు. ఇందులో స్థానిక పోలీస్ శాఖ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక సత్యనారాయణ వ్రతములు

నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త



వాసవి కళ్యాణ మండపం నందు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సామూహిక శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతములు రంగ రంగ వైభవంగా శుక్రవారం నిర్వహించడం జరిగింది. మండల కమిటీ అధ్యక్షులు శింగిరికొండ మాధవశంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఈ కార్యక్రమంలో పబ్బా రమేష్, తోట బాల భాస్కర్ గుప్తా, వంగేటి గోవర్ధన్, వేముల శ్రీను, బ్రాహ్మణపల్లి సుమన్, నాగమల్ల కృష్ణమూర్తి, పిన్న రామనాథం, గర్రెపల్లి శ్రీనివాస్, బాదం విజయ్ కుమార్, దొడ్డ రవీందర్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు, మహిళలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కెవికె ఆధ్వర్యంలో రాజశ్రీ కోళ్ల పంపిణి

**రాజశ్రీ కోళ్లలో పుష్కలంగా ప్రోటీన్**

**కెవికె ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డా. రాజన్న**

**జిల్లా పశువైద్యాధికారి డా. విజయ భాస్కర్**

*ములుగు, నవంబర్ 4, ప్రభాతవార్త :*

రాజశ్రీ కోళ్లలో పుష్కలంగా ప్రోటీన్ ఉంటుందని కెవికె ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డా. రాజన్న అన్నారు. పీవీ నరసింహరావు పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి షెడ్యూల్ తెగల ఉప ప్రణాళిక కింద ఏటూరునాగారం మండలంలోని చిట్యాల గ్రామ పరిధిలోని రైతులకు పెరటిలో కోళ్లను పెంచుకోవడానికి రాజశ్రీ కోళ్ల అనువైనవి ఐనందున లబ్దిదారులకు రాజశ్రీ కోళ్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. రాజన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని రైతులు ఎక్కువగా పిండి పదార్థాలు తీసుకోవడం మూలంగా వారిలో ప్రోటీన్ లోపం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు అవసరమైన ప్రోటీన్ దొరకక పుట్టేటువంటి పిల్లలు తక్కువ బరువుతో ఉండటం, రక్తహీనత కలిగి ఉండటం సమస్యలు తలెత్తుతున్నాయని అనా న్నరు. ఈ కారణంచేత పీవీ నరసింహరావు పశువైద్య విశ్వవిద్యాలయం వారు ఇంటి ఆవరణలో పెంచుకోవడానికి రాజశ్రీ కోళ్లను రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కోళ్లను మామునూరు కెవికె లో ఆరు వారాలపాటు పెంచి వాటికి అవసరమైన వ్యాధి నిరోధక టీకాలను ఇచ్చిన తరువాత రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రాజశ్రీ కోళ్ల ఐద మాసాలకు గుడ్లు పెడతాయని 72 వారాల్లో సుమారుగా 100 నుండి 150 వరకు గుడ్లు పెడతాయని తెలిపారు. ఈ కోళ్లు దేశావళి కోళ్ల కన్నా మూడు రేట్లు అధికంగా గుడ్లు పెడతాయని, అదేవిధంగా పెట్టలు కిలోన్నర, పుంజులు కిలోన్నర నుండి రెండు కిలోల బరువు పెరుగుతాయని ఆయన వివరించారు. రాజశ్రీ కోళ్లు గ్రామీణ ప్రాంతాలలో కుక్కలు, పిల్లులు ఇతర జంతువుల బారి నుండి కాపాడుకోవటానికి వీటికి కాళ్లు పొడవుగా ఉంటాయని డా. రాజన్న తెలిపారు. ఈ కోళ్ల ద్వారా వచ్చిన గుడ్లను వేరే కోళ్ల ద్వారా పొదిగించుకొని పిల్లలను పెంచుకోవచ్చునని పేర్కొన్నారు. పొదిగించగా వచ్చినటువంటి కోడి పిల్లలను సుమారుగా ఒక పది రోజులు ఒక చిన్న ప్రదేశంలో ఉంచి వాటికి ఒక బల్బ్‌ను ఉంచినట్లయితే వాటికి కావలసినటువంటి ఉష్ణోగ్రత అందుతుందని, అవి పెరగడానికి ఆస్కారం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ములుగు పశువైద్య, పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా. విజయ భాస్కర్ పెరటి కోళ్ల పెంపకం వల్ల గ్రామీణ ప్రాంత యువతకు నాణ్యమైన పోషకాలు అందడమే కాకుండా గుడ్లు, అదనపు కోళ్లను అమ్ముకోవడం వలన ఆదాయం సమకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్లం శారద, స్థానిక పశువైద్యులు వీరేశం నరసింహ, శ్రీధర్ రెడ్డి, తిరుపతి, వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.




# నిదులు లేక విలవిలలాడుతున్న సర్పంచ్‌లు

**-గ్రామాలలో కుంటుపడిన అభివృద్ధి పనులు**

**-ఐదేండ్లుగా అవస్థలు తప్పడం లేదని ఆందోళన**

**-బూటకపు వాగ్దానాలతో పబ్బం గడుపుతున్న ప్రభుత్వాలు**

**-అప్పుల పాలవుతున్న ఏజెన్సీ గ్రామాల సర్పంచ్‌లు**

**-ఏ పనులు చేపట్టాలన్నా పైసలు కావాల్సిందే అంటున్న ప్రజాప్రతినిధులు**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలోని ప్రతి మండలంలో గ్రామపంచాయతీ సర్పంచ్‌లు నిదులు లేక విలవిలలాడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్‌లు ఎన్నికైన సంవత్సరం కాలం పాటు అందరం సంతోషంగా ఉన్నామని, గ్రామపంచాయతీకే నిదులు అంటూ ప్రభుత్వం చెప్పడంతో సంబురపడ్డామని అన్నారు. రెండు సంవత్సరాలు గడిచిన తరువాత గ్రామపంచాయతీలకు నిదులు మంజూరు కాకపోవడంతో అబివృద్ధి పనులు చేపట్టలేకపోతున్నామని సర్పంచ్‌లు అంటున్నారు. తాడ్వాయి మండల కేంద్రంలో తాడ్వాయి సర్పంచ్ ఇర్సా సునీల్ దొర విలేకర్లతో మాట్లాడుతూ .. అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి అనే చందంగా గ్రామపంచాయతీలు ఉన్నాయని, ఏడుపే తక్కువైందని అంటున్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా నిధులను విడుదల చేస్తున్నామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బూటకపు వాగ్దానాలు చెప్పడమే తప్ప చేసిందేమీ లేదని అంటున్నారు. ఏ గ్రామపంచాయతీని చూసినా .. ఏమున్నది గర్వకారణం అనే విధంగా మారాయని అంటున్నారు. కన్నీళ్ళే తప్ప కనుకరించేది లేనట్లుగా అనే చందంగా గ్రామపంచాయతీలు మారాయని అన్నారు. గ్రామాలలో అబివృద్ధి పనులు కుంటుపడ్డాయని, పనులు చేపట్టాలంటే పైసలు ఉండాల్సిందేనని అంటున్నారు. ఐదేండ్ల అవస్థలు తప్పడం లేదని, ఆందోళన చెందుతున్నామని అన్నారు. నాలున్నర సంవత్సరాల కాలంలో చేపట్టిన పనులన్ని బయట వడ్డీలకు తీసుకువచ్చిన డబ్బులతో అభివృద్ధి పనులు చేశామన్నారు. తీసుకొచ్చిన డబ్బులన్ని అప్పులుగా మారడంతో చేసేదేమీ లేక గ్రామాల మీదకు తెచ్చుకోవడం తప్పడం లేదంటున్నారు. ఏ పనులు చేయాలన్న డబ్బులు లేకపోవడంతో ఖాళీగా ఉండాల్సి వస్తుందని అన్నారు. గ్రామాల్లో పనులన్ని కుంటుంపడిందని అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకుని గ్రామపంచాయతీకి నిధులను విడుదల చేయాలని కోరారు.




## ఆర్‌యుపిపిటిఎస్ ములుగు జిల్లా అధ్యక్షులుగా వెంకటేష్

*ఏటూర్‌నాగారం, నవంబర్ 4, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులుగా ఏటూర్‌నాగారం జెడ్పి హెచ్‌ఎస్‌ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు పబ్బు వెంకటేశ్వర్లు ను ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగదీష్ రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శిగా ఏటూర్‌నాగారం జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు జెట్టి సుభాష్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. పూర్తి స్థాయి జిల్లా కమిటీని ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన భాధ్యతను శక్తి వంచన లేకుండా కృషి చేసి ములుగు జిల్లాలో ఆర్‌యుపిపి టిఎస్ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.







## పాలంపేట డెవలప్‌మెంట్ అథారిటీ సభ్యునిగా వి.ప్రకాశ్

*వెంకటాపూర్, నవంబర్ 4, ప్రభాతవార్త :*

మండలంలోని పాలంపేట స్పెషల్ డెవలప్‌మెంట్ అథారిటీ సభ్యునిగా వి. ప్రకాశ్‌ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో యునెస్కో గుర్తింపు పొందిన రామప ్ప దేవాలయాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత ్వం పాలంపేట స్పెషల్ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం అం దులో ప్రత్యేక జీవో ద్వారా వి. ప్రకాశ్ కు బాధ్యతలు అప్పగిస్తూ నియామక ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. చైర్మన్‌గా జిల్లా కలెక్టర్ సభ్యులుగా ప్రభుత్వ ఉన్నతాధికారులు ఉండగా నూతనంగా వి. ప్రకాశ్ ను నియమించారు. ఈ సందర్భంగా ప్రకాశ్ మాట్లాడుతూ యునెస్కో గుర్తింపు నిబంధనల ప్రకారం అవసరమైన నిధులు విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.



## వి.ప్రకాశ్ నియామకం పట్ల జడ్పీటీసీ హర్శం

*వెంకటాపూర్, నవంబర్ 4, ప్రభాతవార్త :*

పాలంపేట స్పెషల్ డెవలప్‌మెంట్ అథారిటీ సభ్యునిగా వి. ప్రకాశ్ ను రా ష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నియమించడం పట్ల వెంకటాపూర్ జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి రాష్ట్రం ఏర్పడ్డాక సిఎం కేసిఆర్ ప్రకాశ్‌కు తెలంగాణ జలవనరుల అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా నియమించారని ఆమె అన్నారు. రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు రావడంలో సిఎం కేసిఆర్, వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్, మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్‌లతో పాటు ప్రకాశ్ కృషి చేశారని ఆమె తెలిపారు.

## శ్రీలత క్లాత్ స్టోర్స్‌ను ప్రారంభించిన ఎస్సై

*ములుగు, నవంబర్ 4, ప్రభాతవార్త :*

ములుగు మండలంలోని జంగాలపల్లి క్రాస్ రోడ్ లో నూతన వస్త్రాలయాన్ని వెంకటాపూర్ ఎస్సై ఎస్.కె తాజోద్దిన్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ గ్రామస్తులకు బట్టల షాపు అందుబాటులోకి రావడం సంతోషదాయకమని, చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాపు యజమాని వెంకట్‌రెడ్డి లత, కాం గ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి, ప్రధానకార్యదర్శి అశోక్ గౌడ్, వైస్ ప్రసిడెంట్ కుమార్, నాయకులు జక్కుల రవి, బాబాఖార్, షర్పోద్దీన్, బండ్ల శ్రీను, సురేష్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగాల పేరుతో మోసపోవద్దు

## జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్



**మహబూబాబాద్, నవంబర్ 04, ప్రభాతవార్త:**
డబ్బులిస్తే ఉద్యోగం ఇప్పిస్తామని ఆశ చూపే వ్యక్తుల మాట నమ్మి నిరుద్యోగులు మోసపోవద్దని అలాంటివారు ఎవరైనా ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో సిబ్బంది నియామకాలలో హైద్రాబాద్‌కు చెందిన కాంట్రాక్టర్ వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఏరియా ఆసుపత్రిలో సూపర్వైజర్‌గా బానోత్ వరుణ్ కుమార్‌ను నియమించుకొని అతని ద్వారా కొంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని వివిధ దినపత్రికలలో వార్తా కథనాలు రావడంతో పాటు కొంతమంది డబ్బులిచ్చి మోసపోయిన నిరుద్యోగులు పోలీసులను ఆశ్రయించారు. వారి వద్ద నుండి డబ్బులు స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేయడం జరిగిందన్నారు.

# ఎమ్మెల్యే పెద్ది టార్గెట్‌గా బిజెపి దాడులు

## టిఆర్ఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి దార్ల రమాదేవి



**నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త**
మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా పలిమెల గ్రామంలో బిజెపి నాయకులు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని టార్గెట్ చేసి దాడులు చేశారని టిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి దార్ల రమాదేవి అన్నారు. శుక్రవారం పట్టణంలోని అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి కిష్టాపురం, పలిమెల గ్రామాలకు ఇన్‌ఛార్జిగా నియమించారని ఇందులో భాగంగా ఎమ్మెల్యేతో పాటు డివిజన్‌లోని పలువురు టిఆర్ఎస్ కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నామన్నారు. మంత్రి కెటిఆర్ ఎన్నికల సందర్భంగా రోడ్ షో నిర్వహిస్తున్న క్రమంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి బైక్ ర్యాలీతో పలిమెల నుంచి పోతుండగా అప్పటికే బిజెపి నాయకులు సభలు నిర్వహించుకుంటున్నారని తెలవడంతో తాము సహనంతో 20 నిమిషాలు ఆగామన్నారు. సభ ముగిసినప్పటికి బిజెపి నాయకులు తమకు దారి ఇవ్వకుండా ఏకపక్ష దాడులు చేశారన్నారు. పలిమెల గ్రామం ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అత్తగారి గ్రామమైనందున కావాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని టార్గెట్ చేసి దాడులు నిర్వహించారని ఆమె దుయ్యబట్టారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు గుండాలు, రౌడీల లాగా ప్రవర్తించి రాళ్లు, కట్టెలతో దాడులు చేయగా ఎమ్మెల్యే పెద్దితో పాటు ములుగు జడ్పి చైర్మన్ కుసుమ జగదీశ్వర్‌కు గాయాలయ్యాయన్నారు రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి పార్టీ అనుసరిస్తున్న విధానాలు ప్రజలు గమనిస్తున్నారని అదేవిధంగా ధన బలంతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం సరికాదన్నారు. దీనిని నిరసిస్తూ టిఆర్ఎస్ నాయకులే బిజెపి పార్టీపై దాడులు చేశారంటూ పట్టణంలో కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ శాంతియుతంగా స్వరాష్ట్రాన్ని సాధించి రాష్ట్రాభివృద్ధి కోసం కృషి చేస్తుంటే ఓర్వలేని బిజెపి నాయకులు అప్రజాస్వామికంగా దాడులు చేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని, ఆ పార్టీ జిల్లా నాయకురాలు గుడిపుడి అరుణ, వాసం కరుణ, మహిళా కౌన్సిలర్లు బానాల ఇందిర, శ్రీదేవి, దేవోజు మంజుల పాల్గొన్నారు.

# ఉపాధిహామి పథకాన్ని తెలుసుకున్న ట్రేని కలెక్టర్లు

**దుగ్గొండి, నవంబర్ 4, ప్రభాతవార్త**
జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం ట్రేని కలెక్టర్‌కు ఎంపిడివో కృష్ణప్రసాద్ వివరించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంఆర్‌సిహెచ్‌ఆర్‌డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ ఆల్‌ఇండియా సర్వీస్ సెంట్రల్ సర్వీస్ నాల్గో బ్యాచ్‌కు చెందిన సెక్యూరిటీ విలేజ్ స్టడీ ప్రోగ్రామ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కృష్ణప్రసాద్ వంద రోజుల జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం జాబ్‌కార్డు మస్టర్ మెజర్‌మెంట్ ఎలా సేకరించాలని, పనిని ఎంబి ఎలా చేయాలి, కూలీలకు డబ్బులు ఎలా వస్తాయో వివరించారు. మిషన్‌భగీరథ, ఆసరా పెన్షన్లు, మిషన్‌భగీరథ నీల్లు ఏవిధంగా వస్తున్నాయో వివరించారు. గ్రామాల్లో డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనం, స్మశానవాటిక వన నర్సరీలను పరిశీలించారు. కాగా వ్యవసాయాధికారి చిలువేరు దయాకర్ మండలంలోని పంటల సాగు రైతుల వివరాలను వివరించారు. రైతు బీమా రైతుబంధు పథకం, కిసాన్ సమ్మాన్ నిధి పథకాల గురించి తెలిపారు. తహసీల్దార్ సంపత్‌కుమార్ రైతుల భూములను ఎలా పట్టాలు చేయాలి, ఏ సర్వే నెంబర్లో ఎంతో భూమి ఉందో వివరించారు. అనంతరం ట్రేనీ కలెక్టర్ విజయశ్రీ, శుభం అగర్వాల్ వర్మ, విష్వసిహా, మనీష్‌కుమార్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ఎంపివో శ్రీధర్‌గౌడ్, డిప్యూటి తహసీల్దార్ తబదుల్లాహుస్సేన్, ఆర్ఐ ఆనంద్‌కుమార్, ఎఇవోలు హనుమంతు, రాజేష్, మధు, మౌనిక, సూపరిండెంట్ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ వీరన్ననాయక్, భాస్కర్ తదితరులు ఉన్నారు.





# జయముఖి కళాశాలకు అంతర్జాతీయ అవార్డు



**చెన్నారావుపేట, నవంబర్ 4, ప్రభాతవార్త**
ముగ్దుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన అవార్డు లభించినట్లు వాగ్దేవి, జయముఖి కళాశాలలో అధ్యక్షులు సిహెచ్ నర్సింహారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ ఇంటర్నేషనల్ సంస్థ 2022 లాంగ్ వీడియో కాంటెస్ట్ నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో ఆసియా పసిఫిక్ రీజియన్‌కు చెందిన హైదరాబాద్ సెక్షన్ జయముఖి కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొనడం జరిగిందన్నారు. ఈ విభాగంలో పాల్గొన్న వారంతా అత్యుత్తమ ప్రతిభ చాటి అంతర్జాతీయ స్థాయిలో మొదటి సారిగా అవార్డుకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ మేరకు స్థానిక కళాశాలలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిల పోటీల్లో పాల్గొని మొదటి బహుమతి అందుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. గత 22 సంవత్సరాల నుండి కళాశాల ఎన్నో ఉత్తమ ఫలితాలు సాధించిందన్నారు. ఇందుకు కళాశాల ప్రొఫేసర్లు, అధ్యాపకులు, విద్యార్థుల కృషి ఎంతో విలువైందన్నారు. అలాంటి వారికి తమ సహకారం ప్రోత్సాహం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఇలాంటి విజయం తమ కళాశాల ఒక మైలురాయిగా పేర్కొనవచ్చన్నారు. అనంతరం కళాశాల యాజమాన్యం పలువురు అధ్యాపకులను, విద్యార్థులను సన్మానించి బహుమతులను అధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.వాహినిదేవి, యాజమాన్యం, డి.శంకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, హమీద్‌పాషా, అధ్యాపకులు డాక్టర్ ఎస్.సంధ్యారాణి, రజినికుమార్, డాక్టర్ కే.రంజిత్‌కుమార్, డాక్టర్ ఎస్‌కే మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# భారత్ జాడో యాత్రలో పాల్గొన్న దొంతి అభిమాని వంశీ



**నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త**
భారత్ జోడో యాత్రలో మద్దతుగా మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి అభిమాని కాంగ్రెస్ యువ నాయకుడు పంబి వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో భాగంగా హైదరాబాద్‌లో రాహుల్ గాంధీని కలిసి జోడో యాత్రకి మద్దతుగా నర్సంపేట నియోజకవర్గ యువ నాయకుడు ఏఐసీసీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వీరాభిమాని పంబి వంశీకృష్ణ సంఘాభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీని కలవడం చాలా ఆనందంగా ఉందని, రాబోవు ఎన్నికల్లో కేంద్రంలో రాహుల్ గాంధీ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఖాయమన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో యాత్ర చాలా విజయవంతంగా ముందుకు సాగుతుందని ఆయన మేము మద్దతుగా ఎల్లప్పుడు ఉంటామని తెలిపారు. రాహుల్‌గాంధీని కలవడానికి నాకు సహకరించిన నా అభిమాన నాయకుడు దొంతి మాధవరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎన్‌సీసీ శిక్షణతో యువతకు ఉద్యోగ అవకాశాలు



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
విద్యార్థులు ఎన్‌సీసీలో చేరి శిక్షణ పొందడం వల్ల వారికి ఉద్యోగ అవకాశాలతో పాటు క్రమశిక్షణ అలవడుతుందని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ ఎల్. జుమ్లానాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఐటీఐ కళాశాలలోని ఆర్మీ వింగ్‌లో విద్యార్థులు చేరుటకు 10వ బెటాలియన్ అధికారులు లెఫ్టినెంట్ ఆర్. విష్ణు వర్ధన్ రెడ్డి, సుబేదారి ప్రేమ్ శంకర్ చౌరాసియా, హవల్ దార్ సంతోష్ పవార్ ఆధ్వర్యంలో ఎంపికలు జరిగాయని తెలిపారు. ఇందులో భాగంగా రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ వరంగల్ బి. సీతారాములు మాట్లాడుతూ విద్యార్థులు ఎన్‌సీసీలో శిక్షణ పొందడం వల్ల వారిలో జాతీయ భావం పెంపొందడంతో పాటు యువత దేశాభివృద్ధికి ఎంతగానో దోహదపడతారని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి సర్టిఫికేట్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయితీ సిబ్బందికి ప్రెషర్ కుక్కర్ల పంపిణీ



**భీమదేవరపల్లి, ప్రభాతవార్త**
ముల్కనూర్ గ్రామపంచాయితీ సిబ్బందికి ప్రెజర్ కుక్కర్ల పంపిణీ జరిగింది. శుక్రవారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో దోమకుంట్ల రఘురాములు తల్లిగారి జ్ఞాపకార్థం దాతృత్వం ద్వారా ముఖ్య అతిథి స్థానిక గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య చేతుల మీదుగా ప్రెజర్‌కుక్కర్ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ సీతారాం గౌరవ అధ్యక్షులు అనుమూరు వెంకటరాజ్యం అధ్యక్షులు భూపతి శ్రీకాంత్ కార్యదర్శి గన్ను కమల్ వాసవి క్లబ్ సభ్యులు పెద్ది సూర్య ప్రకాశం బల్లు రమేష్, భూపతి విజయ్ భిక్షపతి రాజలింగం తదితరులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రాజశ్రీ కోళ్ల పంపిణి

..షెడ్యూల్ ఉప ప్రణాళిక కింద్ర కోళ్ల పంపిణి

..పేద రైతు కుటుంబాల ఎదుగుదలకు అండగా కెవికె

..ప్రోగ్రాం అర్డినేటర్ డా.రాజన్న

మామునూర్ నవంబర్ 4(ప్రభాతవార్త):

పీవీ నరసింహారావు పశువైద్య విశ్వ విద్యాలయం పరిధిలోని మామునూర్ కృషివిజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డా.రాజన్న ఆధ్వర్యంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి షెడ్యూల్ తెగల ఉప ప్రణాళిక కింద ఏటూరు నగరం మండలంలోని చిట్యాల గ్రామ పరిధిలోని రైతులకు పెరటిలో కోళ్లను పెంచుకోవాడానికి అనువైన రాజశ్రీ కోళ్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.రాజన్న మాట్లాడుతూ గ్రామీన ప్రాంతంలోని రైతులకు, పేద కుటుంబాల కు ఆర్థిక స్థితిగతిని పెంచిడానికి కెవికె అండగా నిలబడుతుందని తెలిపారు. గ్రామీన ప్రాంతంలో ఎక్కువగా పిండి పదార్థాలు తీసుకోవడం మూలంగా వాళ్ళల్లో ప్రోటిన్ లోపం ఎక్కువగా ఉటుందిని అదే గర్భిణీలకు అవసరమైన ప్రోటిన్ దొరకక పుట్టేటువంటి పిల్లలు తక్కువ బరువుతో ఉండడం, ఎనీమీయా సమస్యలు వస్తాయని వాటి నుండి బయట పడటానికి పెరటి కోళ్ల ను అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. ఇందులో భాగంగా రాజశ్రీ కోళ్ల కెవికె లో ఆరు వారల పాటుగా పెంచి




వాటికి అవసరమైన వ్యాధి నిరోధక టికాలను ఇచ్చిన తర్వాత రైతులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కోళ్లు మొత్తం 72 వారాలలో సుమారుగా 150నుంచి 160 గుడ్లు పెడుతుందని ఇది మన దేశవాలీ కోళ్ల కన్నా మూడు రెట్లు అధిక మని, ఇవి గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యల నుండి రక్షించుకోగలవు గుడ్లను వేరే కోళ్ల ద్వారా పొదిగించుకోవచ్చు అని తెలిపారు. ములుగు పశువైద్య, పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా. విజయ భాస్కర్ మాట్లాడుతూ పెరటి కోళ్ళ పెంపకం వల్ల గ్రామీణ ప్రాంత యువతకు నాణ్యమైన పోషకాలు అందడమే కాకుండా, గుడ్లు కోళ్ళను అమ్ముకోవడం వలన అదనపు ఆదాయం వస్తుందని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్ల శారద, స్థానిక పశువైద్యులు వీరేశం నరసింహ, శ్రీధర్‌రెడ్డి, తిరుపతి సిబ్బంది పాల్గొన్నారు.

# బల్దియా వాహనాల మరమ్మత్తులో జాప్యం వద్దు

-షెడ్డును ఆకస్మిక తనిఖీ చేసిన నగర మేయర్ గుండు సుధారాణి

-ద్వితీయ ట్రాన్స్ఫర్ స్టేషన్ పనుల్లో వేగం పెంచండి

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

బల్దియాకు సంబంధించిన వాహనాల మరమత్తులో జాప్యం జరగకుండా ఎప్పటికప్పుడు సరైన మరమ్మత్తు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ఆధ్వర్యంలో బాలసముద్రంలో నిర్వహిస్తున్న వెహికల్ షెడ్డును మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి మరమ్మత్తుల కోసం షెడ్డుకు వచ్చిన వాహనాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా మరమ్మత్తులు నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వాహనాల రిపేరింగ్ సమాచార నమోదు లాగ్ బుక్‌ను పరిశీలించిన మేయర్ వాహనాల మరమ్మత్తులో జాప్యం లేకుండా వెంటనే రిపేరింగ్ చేసి పంపించాలన్నారు. పనికిరాని పుష్ కార్డులను స్క్రాప్ (తుక్కు) చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బాబీ కార్ట్స్ మరమ్మతులకు వచ్చిన వాహనాలలో ఏర్పడిన సమస్యలను పరిశీలించిన మేయర్ వెంటనే పూర్తి చేయాలన్నారు. నిరుపయోగంగా ఉన్న బ్యాటరీతో పనిచేసే రెండు ఆటోలను గమనించి వెంటనే వాటికి మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తేవాలన్నారు. ఈ సందర్భంగా నిర్మిస్తున్న సెకండ్ ట్రాన్స ఫర్ స్టేషన్ పనులను పరిశీలించిన మేయర్ పనులను వేగవంతంగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని ఈఈని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఈఈ సంజయ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్లు సత్య కమాలుద్దీన్, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.




# సనాతన మార్పు కోసమే బీఆర్ఎస్ పార్టీ స్థాపితం

-ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

సంగెం, నవంబర్ 4, ప్రభాతవార్త




దేశంలో సనాతన మార్పుకోసమే సీఎం కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ పార్టీగా మార్పుచేసి జాతీయ స్థాయిలో స్థాపించారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ దేశస్థాయిలో భారత రాష్ట్ర సమితి, నూతన రాజకీయ పార్టీని, స్థాపించిన నేపథ్యంలో సంగెం మండల టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీ యువజన సంఘ ప్రచార ప్రధాన కార్యదర్శి బందెల రమేష్ బాబు, తన స్వంత డబ్బులతో బీఆర్ఎస్‌పార్టీ లోగోతో ముద్రించిన రూ. 13 వేల విలువైన ముద్రించిన టీషర్ట్‌లను శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో సంగెం మండల టీఆర్ఎస్ యూత్ సమక్షంలో ధర్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత ప్రజల సంక్షేమం కోసమే దేశస్థాయిలో ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్‌పార్టీని స్థాపించారని రాబోయే భవిష్యత్ నిర్మాణ కాలంలో దేశ సంక్షేమంలో నూతన ఒరవడి జరగబోతుందని. ఒక సనాతనమైనటువంటి మార్పు వస్తుందని ప్రపంచ స్థాయిలోనే భారతదేశం ఒక గొప్ప మహోన్నతమైన ఆర్థిక దేశంగా బలపర్చాలనే ధ్యేయంతోనే కేసీఆర్ కంకణబద్దులైనారని ఆయన అన్నారు. ఈ దేశ ప్రజాసంక్షేమ సనాతన మార్పుకోసం యువత బీఆర్ఎస్ పార్టీ కోసం మారుమూల గ్రామాల నుంచి సైతం దేశ నలుమూలల వరకు ప్రతి యువ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని పార్టీ వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ఆయన అన్నారు. నూతన బీఆర్ఎస్ లోగోతో టీషర్ట్స్ ముద్రించి పంపిణీ చేయడం అభినందనీయమని యువ నాయకుడు రమేష్‌ను ఎమ్మెల్యే కొనియాడారు.



ఈ కార్యక్రమంలో సంగెం మండల వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య సంగెం సొసైటీ చైర్మన్, వేల్పుల కుమారస్వామి, రంగంపేట గ్రామ సర్పంచ్ పోతుల ప్రభాకర్, మండల టీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తం రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్, పోశాల ప్రవీణ్ తదితర యువ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఎ.సి.పి ని మర్యాదపూర్వకంగా కలిసిన కార్మి నాయకులు

..రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్

వరంగల్ క్రైం నవంబర్ 4(ప్రభాతవార్త:



బిఎన్ఆర్కెఎస్ జిల్లా కార్మిక నాయకుల ఆద్వర్యంలో కార్మిక సమస్య లపై గత నెల 31న చేసిన బైక్ ర్యాలీకి మానవతా దృక్ప తంతో బైక్ ర్యాలీకి సహాకరించిన వరంగల్ ఎ.సి.పి కలకోట గిరికుమార్ ను శుక్రవారం మర్యాద పూర్వ కంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. వరంగల్ నగరంలో ప్రతీ సిగ్నల్ వద్ద క్లీయర్ చేస్తూ సహాకరించిన సివిల్, ట్రాఫిక్ పోలీసులకు భవణ నిర్మాణ రంగాల కార్మిక సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్, వరంగల్ జిల్లా కన్వీనర్ రాజేందర్, తదితర కార్మిక నాయకులు పాల్గొన్నారు.

# పల్లా రాజేశ్వర్ రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం

..మండల సంయుక్త కార్యదర్శి పుల్యాల రాజిరెడ్డి

వేలేరు నవంబర్ 4(ప్రభాతవార్త:



మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా పలివెల గ్రామం ప్రచారంలో పాల్గొన్న రైతు బందు సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పై బీజేపీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీ మండల సంయుక్త కార్యదర్శి పుల్యాల రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడులో టీఆర్ఎస్ పార్టీకి లభిస్తున్న ఆదరణను తట్టుకోలేక బీజేపీ గూండాలు దాడికి దిగారని అన్నారు. వేలేరు మండల అభివద్ధికి కృషి చేస్తున్నా. పల్లాపై, టీఆర్ఎస్ కార్యకర్తల పై బీజేపీ దుండగుతను గుర్తించి వెంటనే అరెస్ట్ చేసి చట్ట స్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు.

# చిరు వ్యాపారాలను ప్రోత్సహించాలి

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్




గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 24 డివిజన్ పరిధిలోని వివేకానంద విగ్రహం చమాన్ సర్కిల్ వద్ద తెలంగాణ బిర్యాని పాయింట్ స్టాల్‌ను స్థానిక డివిజన్ కార్పోరేటర్ ఆకుతోట రామతేజస్వినీ శిరీష్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో చిరు వ్యాపారాలు యువతకే కాకుండా చాలా మందికి ఉపాధినిస్తూ బడా వ్యాపారాలకు ధీటుగా చాలా వేగంగా చిరు వ్యాపారులు అభివృద్ధి చెందుతున్నారని ఈ మధ్యకాలంలో యువత స్వయం ఉపాధి, స్వయం శక్తితో చాలా మంది ఎదుగుతున్నారని అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా చిరు వ్యాపారాలకు ప్రోత్సాహాన్ని కల్పిస్తూ చిరు వ్యాపారం చేసే వారికి అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ ముఖ్య నాయకులు, స్థానికులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనగామ వార్త



# రైతుపంటకు గిట్టుబాటుధర కల్పిస్తూ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

## - ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు4, ప్రభాతవార్త:*
సీఎం కేసీఆర్ రైతును రాజును చేయాలనే తలంపుతో రైతుపండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని నమిలిగొండ, తానేదార్‌పల్లి, ఇప్పగూడెం, తాటికొండ గ్రామాలలో ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణను కోటి ఎకరాల మాగాణిని చేయాలనే లక్ష్యంతో సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ మిషన్ కాకతీయ ద్వారా 46వేల చెరువులను పునరుద్ధరించడం జరిగిందన్నారు. చెరువులు, కుంటలలో 262టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంపెరిగిందన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 1.24కోట్ల ఎకరాల భూమి సాగుచేయబడుతుంటే అందులో రికార్డుస్థాయిలో 62.13లక్షల ఎకరాలలో ఖరీఫ్ సీజన్‌లో వరి అధికంగా సాగు చేయబడిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై కక్షగట్టి ధాన్యం కొనుగోలు చేయమని చెప్పడంతో దళారులు, మిల్లర్ల చేతిలో రైతులు మోసపోకూడదని రాష్ట్ర ప్రభుత్వమే రైతుల వద్దనుంచి నేరుగా ధాన్యం కొనుగోలు చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 7100కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏ1గ్రేడ్ ధాన్యం క్వింటాక్‌కు రూ.2060, కామన్‌గ్రేడ్ కు రూ.2040 మద్ధతు ధర లభిస్తుందని, 17శాతం లోపు తేమ కలిగి ఉండాలని, రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యేకోరారు. కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, వైస్‌ఎంపీపీ చల్లసుధీర్‌రెడ్డి, సర్పంచ్‌లు చల్ల ఉమాసుధీర్‌రెడ్డి, తాటికొండ సురేష్‌కుమార్, డ్యాగల ఉప్పలస్వామి, గాదెచంద్రయ్య, జక్కులపరుశరాములు, ఎంపీటీసీలు రజాక్ యాదవ్, గుర్రం రాజు, ఏవో చంద్రన్‌కుమార్, ఏపీఎం కవిత, ఏఈవో దీపక్, స్వప్నిక పాల్గొన్నారు.



# అఖండ దిపోత్సవానికి రావాలని మంత్రిదయాకర్‌రావుకు ఆహ్వానం

*పాలకుర్తి, నవంబరు4, ప్రభాతవార్త:*
పాలకుర్తిలోని స్వయంభు శ్రీ చండిక సమేత సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కార్తీకమాస ఉత్సవాల సందర్భంగా ఈనెల 7వ తేదీన నిర్వహించనున్న అఖండ దిపోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును హన్మకొండలోని ఆర్ అండ్ బి అతిథిగృహంలో ఆలయ ఈవో రజనీకుమారి తదితరులు కలిసి ఆహ్వానించారు. అనంతరం మంత్రి దయాకర్‌రావు అఖండ దీపోత్సవ కార్యక్రమంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలకుర్తి దేవాలయం మహిమాన్వితమైనదని, ప్రతియేటా కార్తీకమాసంలో జరిగే అఖండ దీపోత్సవం అత్యంత అద్భుతంగా జరుగుతుందన్నారు. ఇప్పటికే దేవాలయ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అన్నిచర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సర్పంచ్ వి.యాకాంతరావు, డీవీఆర్ శర్మ, కాంట్రాక్టర్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వీరాచల శ్రీరామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

*లింగాలఘణపురం, నవంబరు4, ప్రభాతవార్త:*
స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు లింగాలఘణపురం మండలం జీడికల్‌లోని వీరాచల జీడికంటి శ్రీ రామచంద్రస్వామి వారి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆవిష్కరించారు. వీరాచల జీడికంటి శ్రీరామచంద్రస్వామి వారి దేవస్థాన రేనోవేషన్ కమిటీ చైర్మన్ సభ్యులను ఎమ్మెల్యే నియమించారు. లింగాలఘణపురం మండలం జీడికల్ దేవస్థానం రేనోవేషన్ కమిటీ చైర్మన్‌గా సానిక మధు, సభ్యులుగా కొండబోయిన లక్ష్మయ్య, బొల్లంపల్లి వెంకటేశ్వర్లు, జిల్లెల్ల వెంకటరెడ్డి, కాటం రాజశేఖర్, పి.సక్కమ్మ, కారంపూరి శ్రీనివాస్, కొండబోయిన శ్రీశైలం, కె.రాజశేఖర్‌రెడ్డి, కొత్తకొండ గోవర్ధన్, దడిగె ఐలయ్య, కమిటీ చైర్మన్ సభ్యులుగా నియమించి ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, దేవస్థాన కమిటీ చైర్మన్‌సానిక మధు, మండల రైతుబంధు సమితి అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్, నియోజకవర్గ వర్క్బ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, జిల్లా దిశకమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ కొండబోయిన కిరణ్‌కుమార్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# బస్సు సౌకర్యంకల్పించాలని డీఎంకు వినతి

*బచ్చన్నపేట, నవంబరు4, ప్రభాతవార్త:*
మండలంలోని నారాయణపురంకు ఆర్‌టీసీ బస్సు సౌకర్యం రెగ్యులర్‌గా కల్పించాలని గ్రామసర్పంచ్ మాసపేట రవీందర్‌రెడ్డి ఆర్‌టీసీ డీఎంకు వినతిపత్రం అందచేశారు. శుక్రవారం నారాయణపురం గ్రామస్తుల వినతిమేరకు ఆర్‌టీసీ డీఎం జ్యోత్స్న ఆధ్వర్యంలో ప్రజలవద్దకు ఆర్‌టీసీ సేవల వినియోగంపై గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా డీఎం మాట్లాడుతూ నారాయణపురం గ్రామానికి ఉదయం 5వరకు సికింద్రాబాద్ బస్సు సౌకర్యం ఉండేదని, ఉదయం 7గంటల వరకు విద్యార్థులకోసం నారాయణపురంకు మరొక బస్సును నడిపించడం జరిగిందన్నారు. బడులు, కాలేజీలు బంద్ ఉన్న రోజున ఖాళీగారావడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను విద్యార్థులు అందరు బస్‌పాస్ సౌకర్యం పొందాలని, గ్రామస్తులు ఇతర వనిత లాంటి ఆర్‌టీసీ సేవలను వినియోగించుకున్నప్పుడు రెగ్యులర్‌గా బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. పైగా గ్రామస్తులు గ్రామం మీదుగా బొందుగుల, రాజపేట, ద్వారా యాదగిరిగుట్టకు వెళ్లి తిరిగి వచ్చేలా బస్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఇట్టి విషయంపై డీఎం ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, బీఎస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కారోబార్ వార్డుసభ్యులు నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.



# జాతీయ భద్రతలపై ప్రతీ విద్యార్థి అవగాహన కలిగిఉండాలి

*బచ్చన్నపేట, నవంబరు4, ప్రభాతవార్త:*
రోడ్డు, సైబర్, జాతీయ భద్రతలపై ప్రతీ విద్యార్థి అవగాహన కలిగిఉండాలని బచ్చన్నపేట ఎస్ఐ నవీన్‌కుమార్ సూచించారు. వరంగల్ పోలీస్‌కమిషనర్ తరుణ్‌జోషి, డీసీపీ సీతారాం,ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ నాగబాబు ఆదేశాల మేరకు సైబర్ భద్రత, జాతీయ భద్రత, రోడ్డుభద్రతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ఇటుకాలపల్లి గ్రామంలో ఎస్ఐ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులతో సమావేశం ఏర్పాటుచేసి వారికి రోడ్డు, సైబర్, జాతీయ భద్రతలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్‌లో మోసాలు జరిగినప్పుడు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, తక్కువ ధరలో వస్తువులు, వాహనాలు అమ్మబడును అని ఎవరుచెప్పినా నమ్మవద్దని అన్నారు. మీ బ్యాంకు ఖాతా, పాన్‌నంబర్‌ను ఆప్‌డేట్ చేసుకోమని చెప్పినా, ప్రైజ్‌మనీ గెలుచుకున్నారని, ఇలా అనేక రకాలుగా ప్రస్తుతం మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆన్‌లైన్‌మోసాలపట్ల మీ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, ఏదైనా సైబర్ నేరం జరిగినప్పుడు వెంటనే 1930కాల్ చేయాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదుచేయాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్ఐ సృజన్‌కుమార్, పోలీస్ సిబ్బంది ఎండి.జమాలుద్దీన్, అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



# రైతుసంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## - ఎమ్మెల్యే రాజయ్య

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు4, ప్రభాతవార్త:*
జఫర్‌గడ్ రైతుసంక్షేమంకోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో తిమ్మంపేట గ్రామాలలో ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం నేరుగా ఐకేపీ కేంద్రాలలో అమ్ముకోవాలని సూచించారు. కేంద్రంలో బీజేపీప్రభుత్వం వరికొనుగోలు విషయంలో ఆంక్షలుపెట్టిన రైతు వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయని సంక్షేపాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దక్కుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, మార్కెట్‌చైర్మన్ గుజ్జరి రాజు, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కొడారికనకయ్య, సర్పంచ్‌సువర్ణ, అయోధ్య, రైతుబంధు మండల కోఆర్డినేటర్ కడారి శంకర్, నియోజకవర్గ ఇన్‌చార్జి పసునూరి మహేందర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు పల్లెపాటి జయపాల్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు పెంతల రాజ్‌కుమార్,తాటికాయల వరుణ్, సర్పంచ్‌లు మంద మల్లయ్య, అశోక్, జ్యోతినాగరాజు, తెరాస నాయకులు రడపాక భాస్కర్ పాల్గొన్నారు.



# ఐఎస్ఎల్ విజయవంతానికి ప్రణాళిక సిద్ధం చేయాలి

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఈనెల 28వ తేదీ నుంచి డిసెంబర్ ఒకటో తేదీ వరకు కిన్నెరసాని క్రీడా పాఠశాలలో నిర్వహించనున్న ఇంటర్ సొసైటీ స్పోర్ట్స్ లీగ్ (ఐఎస్ఎల్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఐటిడిఏ పిఓ గౌతమ్ పోట్రూ తెలిపారు. గురువారం ఐటిడిఏ పీఓ ఛాంబర్ నందు ఇంటర్ సొసైటీ స్పోర్ట్స్ లీగ్ క్రీడల నిర్వహణపై గిరిజన సంక్షేమ, ఎస్సి గురుకుల ఆర్సిఓ, విద్య, పంచాయతీ, విద్యుత్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి చేపట్టాల్సిన విదులపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 13 అంశాల్లో నిర్వహించనున్న ఈ క్రీడా పోటీలకు ఏడు సొసైటీల నుంచి 3500 మంది బాలురు బాలికలు ఈ స్పోర్ట్స్ కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. భోజన కౌంటర్ల వద్ద రద్దీ నియంత్రణకు కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. క్రీడాకారులకు వసతి సౌకర్యం కల్పనకు ఇన్చార్జిలను నియమించినట్లు చెప్పారు. వసతి కల్పనాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా మరమ్మత్తులు నిర్వహించి సిద్ధం చేయాలని చెప్పారు. మొబైల్ మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. క్రీడాకారులకు, రిఫరీలకు వేరు వేరుగా వసతి సౌకర్యం కల్పించాలని చెప్పారు. భోజనాలు వద్ద బారికేడ్లు, టెంట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. స్పోర్ట్స్ ఈవెంట్ క్యాలెండర్ తయారు చేయాలని ఆయన క్రీడల అధికారిని ఆదేశించారు. క్రీడా మైదానంలో విద్యుత్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, డిపిఓ రమాకాంత్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, గిరిజన సంక్షేమ శాఖ డిడి రమాదేవి, గిరిజన ఇంజనీరింగ్ ఈఈ తానాజీ, డిఈ రాములు, డీఈఓ సోమశేఖర శర్మ, ఎస్సి గురుకుల ఆర్సీఓ ప్రత్యూష, క్రీడల అధికారి వీరు నాయక్, ఏటిడబ్ల్యూఓలు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు. అదేవిధంగా సాయంత్రం ప్రతిశుక్రవారం నిర్వహించే సంద్యాహారతి కార్యక్రమాన్ని అర్చక స్వాములు వైభవోపేతంగా నిర్వహించారు.

# అట్టహాసంగా శ్రీ మహాలక్ష్మీ యాగం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:**



అహోబిల మఠం శ్రీలక్ష్మీ నరసింహాస్వామి సన్నిధిలో అట్టహాసంగా క్షీరాబ్దిద్వాదశి ప్రయుక్త ధన్వంతరి నరసింహ సహిత మహాలక్ష్మీ యాగం గురువారం ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. మూడు రోజులు పాటు సాగే ఈ యాగంలో మొదటి రోజు ఆయుష్య హోమం, రెండవ సుదర్శన హోమం, మూడవ రోజు శ్రీ లక్ష్మీనరసింహ మూల మంత్ర హోమం జరుగనున్నదని అన్నారు. ఈ సందర్భంగా ఆలయం ప్రధాన అర్చకులు డాక్టర్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. ధర్మమార్గాన్ని దాని విశిష్టతను యువతలో పెంపొందించినట్లయితే భవిష్యత్‌లో కొంతవరకైనా సమాజంలో ధర్మం నిలబడుతుందని అహోబిలం పీఠాధిపతుల సూచన మేరకు ఇప్పటికే ఉభయ తెలుగు రాష్ట్రాలలో పలు ప్రాంతాలలో ధర్మరక్షణ కొరకు వాలంటీర్‌లను నియమించి సేవలందిస్తున్నామని, ఇంకా భక్తులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ధర్మ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, గ్రామ గ్రామన కార్తీక దీపోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నామని అన్నారు. అంతేకాకుండా కార్తీక మాసం శివ కేశవులకు ప్రీతి పాత్రమైనదని, ఇంత మంచి రోజులలో ప్రతి ఒక్కరూ భగవంతుని సన్నిధిలో జరిగే ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో పాల్గొనే విధంగా భద్రాచలం ఆహోబిల మఠంలో ఏర్పాట్లు చేశామని, అంతే కాకుండా కార్తీకమాసాన్ని పురస్కరించుకొని జరుగుతున్న శ్రీమహాలక్ష్మీ యాగ విశిష్టతను గురించి భక్తులకు తెలియజేశారు. కావున అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ మూడు రోజుల పాటు సాగే యాగంలో పాల్గొని నరసింహుని కృపాకటాక్షములకు పాత్రలు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్ శర్మ, పవన్ కుమార్ శర్మ, వేదపండితులు శ్రీనివాస్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీలో యూనివర్సిటీ విద్యార్థులసర్వే

**లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 4 - ప్రభాతవార్త:**

మండలంలోని చాతకొండ పంచాయతీలో యూనివర్సిటీ కాలేజీ విద్యార్థులు మౌలిక వసతులు, ఇతర అభివృద్ధి పనులు గురించి, వాటిని పూర్తి చేసే క్రమంలో భాగంగా 35 మంది విద్యార్థుల బృందం సర్వే నిర్వహించారు. చాతకొండ సర్పంచ్ బాదావత్ అనూష ఈ విద్యార్థుల బృందానికి స్వాగతం పలికారు. పంచాయతీలో ఉన్న మౌలిక వసతులు, సదుపాయాలు తదితర అంశాలపై వివరించారు. ఉన్నతి భారత్ అభియాన్ పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పున్నం చందర్, సర్పంచ్ అనూష, యూబీఏ కో ఆర్డినేటర్ కుర్ర చీనా, సెక్రటరీ వంశీకృష్ణలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన డీఐఈవో



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లా డీఐఈవో బి.సులోచనరాణి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 9.30 గంటలకు జూనియర్ కళాశాల పరిశీలన కోసం వచ్చిన డీఐఈవోకు కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు స్వాగతం పలికారు. గత సంవత్సరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రాష్ట్రంలోనే ప్రథమ మార్కులు సాధించిన కొండా సాయితేజ అనే విద్యార్ది డీఐఈవో సులోచనరాణికు బొకేను ఇచ్చి ప్రిన్సిపల్, అద్యాపకులు స్వాగతం పలికారు. కళాశాలలో సిబ్బంది, విద్యార్ధులతో నిర్వహించే అసెంబ్లీలో పాల్గొన్నారు. విద్యార్థులకు తగు సూచనలు, సలహాలను ఆమె అందించారు. ఇంటర్మీడియట్ విద్యార్దులు ఇప్పటినుండే పరీక్షలకు సన్నద్ధం కావాలని ఆమె తెలిపారు. గత సంవత్సరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలలో రాష్ట్రంలోనే అత్యధిక మార్కులు సాదించిన కళాశాల విద్యార్ది అయిన కొండా సాయితేజను పూలబొకేను అందించి డీఐఈవో విద్యార్ధి అయిన సాయితేజను అబినందించారు. ఈ సందర్బంగా కళాశాలలో రికార్డులను పరిశీలించారు. కళాశాల నిర్వహణ పట్ల ప్రిన్సిపల్, అద్యాపకులను అభినందించారు.



# డీఆర్‌సీసీ వర్మీకంపోస్టు యూనిట్‌ను పరిశీలించిన చైర్‌పర్సన్

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 4 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం డీఆర్‌సీసీ డ్రై రిసోర్స్ కలెక్షన్స్ సెంటర్ పొడి వనరుల సేకరణ కేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, మూడో వార్డు కౌన్సిలర్ పరమేష్ యాదవ్‌లు పరిశీలించారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ అనుదీప్‌ల ఆదేశాల మేరకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. డీఎంఎఫ్ నిధులతో కోటి రూపాయల వ్యయంతో దీన్ని నిర్మించారు. మున్సిపాలిటీకి ఆదాయం చేకూరే విధంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. డీఆర్‌సీసీ ప్రాంగణంలో గ్రీనరీని పరిశీలించి వంగిపోయిన మొక్కలను కర్ర సహాయంతో నిలబెట్టాలని చుట్టూ పాదులు తీసి అడవిని తలపించే విధంగా మొక్కలు పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# కంపెనీస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ఏరియా కార్పోరేట్ జట్టు ఘన విజయం

**కొత్తగూడెం స్పోర్ట్స్, నవంబర్ 4 - ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థ బెల్లంపల్లి ఏరియా గోలేటిలో ఈ నెల 2,3 తేదీల్లో గోలేటిలో జరిగిన కంపెనీస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో కొత్తగూడెం ఏరియా కార్పొరేట్ జట్టు శ్రీరాంపూర్ ఏరియా జట్టుపై ఘన విజయం సాధించారు. ఇందుకు సంబంధించిన ఏరియా జీఎం జక్కం రమేష్, ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లకు ఫుట్‌బాల్ క్రీడాకారులు కృతజ్ఞతలు తలెఇఆపరు. టీం కెప్టెన్, సభ్యులు వెంకటేశ్వర్లు, ఎస్కే గులాంగౌస్, రాజ్‌కుమార్, సీహెచ్ శ్రీనివాస్, అశోక్, కే.అశోక్, రత్నకుమార్, అశోక్, కే.శ్రీనివాస్, సునీల్, టీం మేనేజర్‌లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ రేగాకు భద్రత పెంపు

**- బుల్లెట్‌ప్రూఫ్ వెహికిల్, 4ప్లస్4 గన్‌మెన్లు**

**- ఇండ్ల వద్ద కూడా భద్రత**



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్4:** ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు ప్రభుత్వం భద్రతను పెంచింది. రేగాకు బులెట్‌ప్రూఫ్ వెహికిల్‌తోపాటు 4ప్లస్4 గన్‌మెన్లను కేటాయించింది. ప్రస్తుతం రేగా కాంతారావుకు 3ప్లస్3 భద్రత ఉండగా ఆ సంఖ్యను 4ప్లస్4కు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అలాగే హైదరాబాద్‌లోని నివాసంతోపాటు సొంత ఊరిలో కూడా భద్రత పెంచుతున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇటీవల మోయినాబాద్ ఫామ్‌హౌస్‌లో టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు అంశం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన పైలెట్ రోహిత్‌రెడ్డితో పాటు గువ్వల బాలరాజు, రేగా కాంతారావు, హర్షవర్ధన్‌రెడ్డిలకు అసాధారణ భద్రతను ప్రభుత్వం పెంచుతూ ఒక్కొక్క ఎమ్మెల్యేకు 4ప్లస్4 గన్‌మెన్లను ఇస్తూ బుల్లెట్‌ప్రూఫ్ వాహనం కేటాయిస్తూ హైదరాబాద్ నివాసంతో పాటు సొంత ఊర్లలోనూ భద్రత కల్పించింది. ఈ వ్యవహారంలో ముగ్గురు ఎమ్మెల్యేలతో పాటు ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు కీలకంగా ఉన్న కారణంగానే ప్రభుత్వం రేగాకు భద్రతను పెంచింది.



## బాలల హక్కుల పరిరక్షణకు పాటుపడాలి: జడ్జి నీరజ

**కొత్తగూడెం లీగల్, నవంబర్ 4 - ప్రభాతవార్త:** బాలలపై హింసా, లైంగిక దాడులు లాంటి సంఘటనలు బాధాకరమని, అవి పునరావృతం కాకుండా ఉండాలంటే పిల్లల్లో మానవతా విలువలు పెంపొందించాలని న్యాయమూర్తి నీరజ అన్నారు. శుక్రవారం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కొత్తగూడెం ఆధ్వర్యంలో జిల్లా కోర్టు వెనకాల ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలికల వసతిగృహంలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బాలల సంరక్షణ కోసం పోక్సో చట్టం 2012, బాలల న్యాయ చట్టం 2015, కమిషన్ ఆఫ్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ 2005 లాంటివి ఉన్నాయని అన్నారు. బాలల రక్షణ సంరక్షణలో ప్రభుత్వం విఫలమైనప్పుడు కమిషన్‌కు చర్యలు తీసుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాదరావు, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మెంబర్లు మెండు రాజమల్లు, తోట మల్లేశ్వరరావు, ఎండీ సాధిక్‌పాషా, అంబేద్కర్, సుమిత్రా దేవి, వార్డెన్ సునీత పాల్గొన్నారు.



## పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** భద్రాచలం బీఈడీ కళాశాలలో శుక్రవారం భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ ఆధ్వర్యంలో సైబర్ క్రైం, షీ టీమ్స్, కమ్యూనిటీ పోలీసింగ్‌ల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా హ్యాకింగ్, సలామీఎటాక్, సాఫ్ట్‌వేర్ దొంగతనం ఎలా జరుగుతున్నాయి వాటి నివారణకు మార్గం, సెల్ సెంటర 1930 సైబర్ నేరానికి, 100 డైల్ గురించి తెలిపారు. ట్రైనింగ్ స్టూడెంట్స్ స్పందన చాలా బాగుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీ.ఐ నాగరాజురెడ్డి, బ్లూకోట్ సిబ్బంది మోటోవేషనల్ కానిస్టేబుల్ ప్రసాద్, పెట్రోలింగ్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపల్ లలితకుమారి, బీఈడీ టీచర్స్ పాల్గొన్నారు. సుమారు 200ల మంది ట్రైనర్స్ హాజరయ్యారు.



## ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని వసతులు





**- జిల్లా కలెక్టర్ వెల్లడి**

**- ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన కలెక్టర్**

**- వివిధ విభాగాలను ప్రారంభించిన పాలనాధికారి**

**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని రకాల వసతులు కల్పించడం జరిగిందని జిల్లా పాలనాధికారి అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రసూతి, కంటి, దంత వైద్య విభాగాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రికి నూతనంగా వైద్య ప్రత్యేక నిపుణులను నియమించడం జరిగిందన్నారు. ఆయా ప్రత్యేక వైద్య నిపుణులు ఏమైనా పరికరాలు అవసరం ఉన్నట్లైతే 20 రోజుల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సుదూర ప్రాంతాలకు వైద్యం కొరకు వెళ్లకుండా ఉండేందుకు వసతులు కల్పించినట్లు స్పష్టం చేశారు. వైద్యశాలకు వచ్చే రోగుల పట్ల వైద్యులు, వైద్య సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని, ఎల్లవేళలా వైద్యులు అందుబాటులో ఉంటూ చికిత్స నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రికి ఇంకా కావాల్సిన అవసరాలు ఉంటే తక్షణమే తెలపాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిని కలియతిరిగి అన్నీ పరిశీలించి, వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ గుగులోత్ రవిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కృష్ణవేణి, మున్సిపల్ కమీషనర్ అంకుషావలి, వైద్యాధికారి డాక్టర్ శిరీష్, డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ కిశోర్, డాక్టర్ బన్నీ, డాక్టర్ కవిత, డాక్టర్ మాధవి, డాక్టర్ సింధు, డాక్టర్ పసుమర్తి సాయిచరిష్మా, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ డీఈ రచ్చ రామకృష్ణ, ఏఈ శంకర్, ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గంటెలు పట్టిన పాఠాలు చెప్పే చేతులు

**పాల్వంచ టౌన్, నవంబర్ 4 - ప్రభాతవార్త:**



మండలంలోని గిరిజన ఆశ్రమ వసతి గృహంలో వంట చేసే కార్మికులు కొద్ది రోజులుగా వారి సమస్యలలో భాగంగా వేతనాలు పెంచకుండా అరకొ వేతనాలు సైతం కొన్ని నెలలుగా రాక వారి సమస్యల పరిష్కారం కోసం విధులు బహిష్కరించి నిరాహార దీక్షకు పూనుకున్నారు. దీంతో గిరిజన బాలుర వసతి గృహంలో విద్యార్థులకు వంటలు చేసేందుకు పాఠాలు నేర్పే ఉపాధ్యాయులే వంట పనులకు పూనుకోవడంతో పాఠాలతో పాటు విద్యార్థులకు అల్పాహారంతో పాటు భోజనాలు తయారు చేసేందుకు ఉపాధ్యాయులే వంటలు చేయడంతో తమకు ఎంతో ఆనందం కలుగుతుందని ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## రామయ్యను దర్శించుకున్న శ్రీశ్రీశ్రీశృంగేరి విరూపాక్ష మఠం పీఠాధిపతి

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి శుక్ర వా రం అనంతపురం శ్రీశ్రీశ్రీశృంగేరి విరూపాక్ష మఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యనృసింహ భా రతి స్వామిజీ దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. శ్రీస్వామి వారి అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి, అంతరాలయంలో ప్రత్యేక పూ జలు నిర్వహించారు. అనంతరం వేద పండి తులు దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆల యమైన శ్రీలక్ష్మీతాయారమ్మవారి సన్నిధిలో వేదా శీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## పీహెచ్‌సీని సందర్శించిన జాతీయ నాణ్యతా ప్రమాణాల వైద్య బృందం



**చంద్రుగొండ, నవంబర్ 4 - ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జాతీయ నాణ్యత ప్రమాణాల వైద్యబృందం పరిశీలించింది. గ్రామీణ స్థాయిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయో తెలుసుకునేందుకు జాతీయ నాణ్యత ప్రమాణాల వైద్యబృందం సభ్యులు డాక్టర్ గురుప్రసాద్, డాక్టర్ భాగ్యవతిలు హాజరయ్యారు. వారితో8 పాటు జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ చేతన్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ దయానందస్వామి, జిల్లా నాణ్యత విభాగం మేనేజర్ శృతి, వైద్యులు వెంకట్ ప్రకాష్, రూప, సుందర్, ప్రవీణ్‌కుమార్‌లు ఉన్నారు. పీహెచ్‌సీలో అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. ఆస్పత్రి ఆవరణ అంతా కలియ తిరిగారు. అన్ని గదులు పరిశీలించి ఏ గదిలో ఏం చేస్తున్నారో తెలుసుకున్నారు. ఆస్పత్రి ఆవరణలో పూల మొక్కలు పెంచుతున్న తీరును వారు అభినందించారు. 102, 108 వాహనాల గురించి తెలుసుకున్నారు. వారు ఎంత మందికి సేవలందించారో వారి రికార్డులను పరిశీలించారు. ఎంసీహెచ్ పీవో సుజాత, డాక్టర్ రూప, డాక్టర్ వెంకట ప్రసాద్, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ రాంప్రసాద్, డీపీఎంవో వెంకటేశ్వరరావు, జిల్లా నేషనల్ ప్రోగ్రాం ఆఫీసర్లు, పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# బాలల సమస్యల పరిష్కారానికి సమన్వయంతో కృషిచేయాలి

### - బాలల సంక్షేమసమితి ఛైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి

*గార్ల, నవంబర్4 ప్రభాతవార్త:*

బాలల సమస్యలపై ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తు పరిష్కారానికి కృషిచేయాలని జిల్లా బాలల సంక్షేమసమితి చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేధికలో ఎఫ్‌ఎం సాంఘీక సేవాసంస్థ, చైల్డ్‌లైన్ ఆద్వర్యంలో ఎంపిపి మూడ్ శివాజీచౌహన్ అద్యక్షతన ఏర్పాటు చేసిన మండల స్థాయి అధికారుల సమన్వయ సమావేశంలో ఆమే ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో బాలలకు ఏర్పడే సమస్యలపై స్థానిక సర్పంచ్,లు కార్యదర్శులు విధిగా స్పందించి గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటిల ద్వారా ఆయా సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గ్రామాస్థాయిలలో సర్పంచులు, కార్యదర్శులు బాలల సంక్షేమంపై సమావేశాలు నిర్వహించి చర్చించాలన్నారు. బాలల చట్టాలు, బాల్యవివాహాలు, మానవ అక్రమ రవాణా వాటితీరుతెన్నులను సమగ్రంగా విశ్లేషణ చేస్తు ఎఫ్‌ఎం ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీకాంత్ వివరించారు. బాలలు సైబర్‌నేరాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ఆన్‌లైన్ ద్వారా వచ్చే యాప్‌లను, లింకులతో వచ్చే మెసేజ్‌ల పట్ల అతిజాగ్రత్తలు వహించాలని, వాటిని ఒపెన్‌చేసి మోసపోరాదని ఎస్సై బాణోత్ వెంకన్న సూచించారు. బాల్యవివాహాలు, బాలలపై లైంగికవేధింపులకు గురి చేయడం, వారిపట్ల అనుచితంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. బాలలపై ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే 1098 లేదా 100కి డయల్‌చేయాలని సూచించారు. బాల్యవివాహాలను నిర్వహించిన, ప్రోత్సహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పలు సమస్యల నుండి బాలలను కాపాడేందుకు మండల స్థాయి సమన్వయ సమితి సభ్యులు పలుతీర్మాణాలు చేసి బాల్యవివాహాల నిర్మూలన గోడపోష్టర్లను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, సర్పంచ్ అజ్మిర బన్సిలాల్, తహశీల్దార్ రాము, ఎంపిడిఓ రవీందర్, ఎంపిఓ కుమారస్వామి, ఎంపిటిసిలు గుండెబోయిన నాగమణి, ధనియాకుల రాజకుమారి, ఎస్సై బాణోత్ వెంకన్న, ప్రాజెక్టు అధికారి శ్రీకాంత్, చైల్డ్‌లైన్ జిల్లా కోఆర్డినేటర్ వెంకటేష్, ఎఫ్‌ఎం ఏటిఎం సిఈఓ నిర్మల, బాలల పరిరక్షణ విభాగం అధికారి వీరన్న, చైల్డ్‌లైన్ ప్రతినిధులు ఉమారాణి, శ్రీలత, ఉపేందర్, ఖాజా, సర్పంచులు, పంచాయితీల కార్యదర్శులు, వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, పోలీస్‌సిబ్బంది,




# అఖిలపక్షం ఆద్వర్యంలో ఘన సన్మానం

*గార్ల, నవంబర్4 ప్రభాతవార్త:*

మణుగూరు నుండి సికింద్రబాద్‌కు వెళ్ళు మణుగూరు సూపర్ ఎక్స్‌ప్రెస్ రైలు గార్లలో నిలుపుదలకు విశేషంగా కృషి చేసిన భారతీయ జనతాపార్టి మైనార్టి రాష్ట్రకార్యదర్శి రావూక విమల్‌కుమార్‌జైన్‌ను మండల అఖిలపక్షం నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల అఖిలపక్షం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువిషయాలపై చర్చించి అనంతరం మణుగూరు సూపర్‌పాస్ట్ ఎక్స్‌ప్రెస్ నిలుపుదలకు కేంద్రస్థాయిలో రైల్వేశాఖ మంత్రికి, బిజెపి రాష్ట్రఅద్యక్షులు బండి సంజయ్‌కుమార్‌కు వినతి పత్రం అందించి, మండల పరిధి ప్రయాణికులు ఇబ్బందుల గూర్చి, స్టేషన్‌ద్వారా రైల్వేశాఖకు వచ్చే ఆధాయం గూర్చి వివరించి నిలుపుదలకు ఎంతగానో కృషి చేశారని అందుకు మండల ప్రజల తరుపున అభినందనలు తెలిపారు. మండల అభివృద్ధికి మండల అఖిలపక్షం ఎంతగానో కృషి చేస్తుందని వారు అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు, వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, కాంగ్రేస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, సిపిఐమండల కార్యదర్శి జంపాల వెంకన్న, న్యూడెమక్రసి నాయకులు జడ సత్యనారాయణ, మాన్య నాయక్,టిజెఎస్ రాష్ట్రనాయకులు గిన్నారపు మురళి తారకరామారావు, రాంపురం సొసైటి డైరక్టర్ ఆడెపు వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.



# పరిసరాల పరిశుభ్రతకు విధిగా సహకరించాలి

*గార్ల, నవంబర్4 ప్రభాతవార్త:*

పంచాయితీ పరిధిలో పరిసరాల పరిశుభ్రతకు ప్రతిఒక్కరు విధిగా గ్రామపంచాయితీకి సహకరించాలని మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మిర బన్సిలాల్ అన్నారు. మండల కేంద్రంలో సీతంపేట రోడ్‌లోని రాజీవ్‌గాంధి విగ్రహం సమీపంలో వరదనీరు నిలువకాకుండా సిమెంట్ డ్రైనేజిపైపులను ఏర్పాటు చేశారు. జూనియర్ కళాశాల సమీపంలో డోజర్‌ద్వారా పిచ్చిమొక్కలను, పరిసరాలను శుభ్రం చేయించారు. అనంతరం ఫ్రైడేడ్రైడే సందర్భంగా వైద్యసిబ్బంది ఆద్వర్యంలో కాలువలను పరిసరాలలో దోమల నివారణకు మందులను పిచకారి చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరునిలువ కాకుండా చూసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిఓ, కార్యదర్శి కుమారస్వామి, బిల్‌కలెక్టర్ కిషోర్, శ్రీనివాస్, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడి సిబ్బంది పార్వతి, జయ, విజయలక్ష్మి, సునిత, టి.పద్మ, సుజాత, పంచాయితీ సిబ్బంది సైజాద్, తదితరులున్నారు.



# అమరవీరులకు ఘననివాళి

*గార్ల, నవంబర్4 ప్రభాతవార్త:*

ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఎన్నోపోరాటాలు సాగించి ప్రాణాలు త్యాగంచేసిన అమరులకు న్యూడెమక్రసి పార్టి ఆద్వర్యంలో ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈనెల9 వరకు తలపెట్టిన అమరవీరుల వారోత్సవాలలో భాగంగా మండల పరిధి మద్దివంచలో గౌనివీరయ్య, మార్తిభజక్షం స్థూపాలపై జెండాలను ఎగురవేసి నివాళ్ళు అర్పించారు. ఈకార్యక్రమంలో గౌనిభద్రయ్య, గౌనిమల్లేషం, చిర్ర పాండురంగయ్య, మార్తి శ్రీరాములు, వెంకన్న, చంద్రయ్య, పార్టిగ్రామాల నాయకులు, తదితరులున్నారు.



# విద్యార్థుల భవిష్యత్తును కాపాడుకుందాం

### - పిడిఎస్‌యు జిల్లా కన్వీనర్ బానోత్ దేవేందర్

*మహబూబాబాద్, నవంబర్ 04, ప్రభాతవార్తః*

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని విద్యా వ్యతిరేక విధానాలపై పోరాడుతూ సంతలో సరుకు లాగా విద్యావ్యవస్థను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని దీంతో పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిడిఎస్‌యు జిల్లా కన్వీనర్ బానోత్ దేవేందర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని భట్టు అంజయ్య స్మారక భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో విద్యార్థులకు పూర్తి స్థాయిలో దుస్తులు పంపిణీ చేయాలని, విద్యా సంస్థలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి మౌళిక సదుపాయాలు కల్పించాలని డిమాండు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, వసతి గృహాలను ఏర్పాటుచేసి భవనాలు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, నవీన్, మహేష్, ప్రకాశ్, అఖిల్, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.







# వసతి గృహాలలో పనిచేస్తున్న కార్మికులను ఆదుకోవాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 04, ప్రభాతవార్తః*

గత కొన్ని సంవత్సరాలుగా గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయాలని



కోరుతూ గత కొన్ని రోజులుగా జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయం ముందు కార్మికులు ఆందోళన చేపడుతున్నారు. దానిలో భాగంగానే శుక్రవారం జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ వసతి గృహాలలో పనిచేస్తున్న వర్కర్లను క్రమబద్ధీకరణ చేయాలని అర్హులైన వారందరిని రెగ్యులరైజ్ చేసి వారికి సంబంధించిన సౌకర్యాలను కల్పించాలన్నారు. ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సౌందర్య, వెంకటయ్య, పాపమ్మ, జయ, తదితరులు పాల్గొన్నారు.

# నూతన మెడికల్ కళాశాల పనుల పరిశీలన

*మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 04, ప్రభాతవార్తః*

ఇటీవల మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న నూతన మెడికల్ కళాశాలతో పాటు జిల్లా పోలీస్ కార్యాలయ నిర్మాణ పనులను ఎమ్మెల్యే



బానోత్ శంకర్ నాయక్, ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌లు పరిశీలించారు. శుక్రవారం నిర్మాణం జరుగుతున్న కార్యాలయాలతో పాటు రోడ్డు నిర్మాణ పనులను సంబంధిత శాఖాధికారులతో పరిశీలించి నాణ్యతతో నిర్మాణ పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఆయిల్‌ఫాం సాగువైపు మొగ్గుచూపాలి

నెల్లికుదురు,నవంబర్ 4,ప్రభాతవార్త

రైతులకు ఆర్థిక లాభాన్ని ఇచ్చేటటువంటి పంట ఆయిల్‌ఫాం సాగువైపు మొగ్గుచూపాలని జిల్లా వ్యవసాయ అధికారి చత్రునాయక్ రైతులకు



సూచించారు.శుక్రవారం మండలంలోని చిన్నముప్పార ం,రాజులకొత్తపెల్లి గ్రామాలను ఆయన సందర్శించారు.అనంతరం చిన్నముప్పారం రైతు వేధిక భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ....రైతులు పంటలపై పెట్టుబడి తక్కువగా ఉంచి ఆర్థికంగా లాభం వచ్చే పంటల సాగును చేపట్టుకోవాలన్నారు.ఆయిల్‌ఫాం పంటను వేసుకోవడంతోపాటు,వచ్చే యాసంగి పంటల్లో ఏపంటలు సాగుచేసుకోవాలి అనే అంశాలపై రైతులకు అవగాహాణ కల్పించారు.అంతకు ముందు పంటల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మెన్ గుండా వెంకన్న,చిన్నముప్పారం ఎంపిటీసి కదిరే జగన్,ఏఈఓ ముజాహిద్,గ్రామ రైతు కోఆర్డీనేటర్ రాయిలి ఉప్పలయ్య,కారుపోతుల సుమన్‌లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

జనెల్లికుదురు,నవంబర్ 4,ప్రభాతవార్త

మృతి చెందిన కుటుంబాలకు మనవంతు సహాయంగా సేవచేయడం



అదృష్టంగా భావించాలని ఎన్‌జిఎఫ్ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు.శుక్రవారం మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మూడు కుటుంబాలకు 50కేజిల చొప్పున బియ్యంను గ్రామస్తులతో కలిసి అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలు తాళ్ళ నరేష్,గాదరి ఎల్లయ్య,సింగారపు ముత్తిలింగమ్మ మృతి చెందటంతో ఆకుటుంబ సభ్యులకు ఎన్‌జిఎఫ్ సంస్ద ఆధ్వర్యంలో పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్ద కోశాధికారి సింగారపు రాకేష్,ప్రోగ్రాం కన్వీనర్లు ఉమేష్,ప్రవీణ్ సభ్యులు,ప్రభాకర్‌రెడ్డి, సుమన్ ,శరత్,అఖిల్,అశోక్,ఉపేందర్,రమేష్,చందర్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

పెద్దవంగర,నవంబర్ 04,ప్రభాతవార్త

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని తెరాస మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బంగారు చేలిమి తండ గ్రామంలో ఐకేపి కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వస్తున్నారని మండలంలోని ముఖ్యనాయకులు,కార్యకర్తలు ప్రతి ఒక్కరు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్,రైతు కోఆర్డినేటర్ పాకనాటి ఉపేందర్ రెడ్డి,నాయకులు దుంపల సమ్మయ్య, బాలు నాయక్, అశోక్,శంకర్‌నాయక్,ఎల్మా,నగేష్,సందీప్,సీసీ సుధాకర్ పాల్గొన్నారు.



## యువత స్వయం ఉపాధిలో రాణించాలి

నర్సింహులపేట,నవంబర్ 4,ప్రభాతవార్త

యువత స్వయం ఉపాధిలో రాణించాలని స్థానిక తహాశీల్దార్ గుండు వివేక్ అన్నారు.మండల అనువంశిక అయుర్వేద వైద్యుడు పస్తం సాంబ



ఏర్పాటు చేసిన భద్రకాళీ ఆయుర్వేదిక్ వైద్యశాలను తహాశీలా ్దర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భవిష్యత్ తరాలకు ఆయుర్వేదిక్ మందులు ఎంతో ఉపయోగం ఉంటాయని,అల్లోపతికి లొంగని అనేక మొండి వ్యాదులు ఆయుర్వేదిక్ ద్వార నయం చేయవచ్చునని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పస్తం సైదులు,జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతగిరి నాగన్న,చిన్నగూడురు మండల అధ్యక్షులు బోయిని నరేంద్ర,గాడిపెలి ్ల స ందీప్,జర్నలిస్టులు నర్స య్య,జెట్టి యాకయ్య,కుమార్, నాగేశ్వర్, ఉపేందర్,అశోక్,శ్రీను,సాయిరెడ్డి,జాఫర్,గణేష్,ఉప సర్పంచ్ కర్ల నాగన్న,తెరాస అద్యక్షులు జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల జిల్లా అధ్యక్షురాలుగా జ్యోతి

నెల్లికుదురు,నవంబర్ 4,ప్రభాతవార్త



మహిళా వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షురాలుగా మండల కేంద్రానికి చెందిన ముసిపట్ల జ్యోతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అసంఘం వ్యవస్థాపకులు మేఖల సమ్మయ్య,రాష్ట్ర వికాలంగుల సంఘం మహిళా అధ్యక్షురాలు బొట్ల సుమతి,రాష్ట్ర అధ్యక్షులు సుతారి రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. .జిల్లాలో వికలాంగుల సమస్యలపై గత అనేక సంవత్స రాలుగా పోరాటాలు నిర్వహిస్తు,సేవలందిస్తున్న క్రమంలో ఆమే సేవలను గుర్తించి జిల్లా అధ్యక్షురాలుగా నియమించినట్లు తెలిపారు.అనంతరం జ్యోతి మాట్లాడుతూ....తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేయడంకోసం ఆహార్నిషలు వికలాంగుల సమస్యల సాధనకై కృషిచేస్తామని,తన నియమకానికి సహాకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## మాలమహానాడు గ్రామ కమిటీల ఎంపిక

నెల్లికుదురు,నవంబర్ 4,ప్రభాతవార్త

గ్రామాల్లో నూతనంగా ఎని ్నక చేయపడిన జాతీయ మాలమహానాడు గ్రామ కమిటీలు సంఘం భలోపేతానికి కృషిచేయాలని మాలమహానాడు పోలీట్‌భ్యూరో చైర్మెన్,రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మెన్ అశోద బాస్కర్ కోరారు.శుక్రవారం మండలంలోని శ్రీరామగిరి అధ్యక్ష,కార్యదర్శులుగా పగిడిపెల్లి రాములు,గాజుల ఉప్పలయ్య,నైనాల అధ్యక్ష,ప్రధాన కార్యదరు ్శలుగా బొడ్డు రమేష్,బొడ్డు విజయ్‌కుమార్,ఎర్రబెల్లిగూడెం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా నాగుల అనీల్‌కుమార్,నాగుల అమృతంతోపాటు మరికొంతమంది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ...జాతీయ మాలమహానాడు సామాజిక ఉద్యమాలలో కీలకపా త్ర పోషిస్తుందన్నారు.అంబేద్కర్ అశయాలను ముందుకు తీసుకపోయేందుకు ప్రతి మాలబిడ్డ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు మండల అధ్యక్షులు కారెం ప్రశాంత్,చదల యాకాంతం,చందా శ్రీనివాస్,మయ్య సాయిలు,బాణాల యాకయ్య,వీరయ్యతోపాటు పలువురు పాల్గొన్నారు.






## వచ్చే వార్షికపరీక్షలలో ఉత్తీర్ణతశాతం పెంచేందుకు కృషిచేయాలి

### - డీఐఈవో బైరి శ్రీనివాస్

జనగామ టౌన్, నవంబరు 4, ప్రభాతవార్త:

జనగామ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బైరి శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం జిల్లాలోని ఏడు ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో



అకాడమిక్ రివ్యూ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలు, అకాడమిక్ కార్యక్రమాల వివరాలను సమీక్షించి కళాశాలల నిర్వహణపట్ల సంతృప్తిని వ్యక్తంచేశారు. అదేవిధంగా విద్యార్థుల హాజరుశాతం పెంపొందించి రానున్న మార్చి 2023లోగా నిర్వహించనున్న వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణత శాతం పెంపొందించేందుకు కృషిచేయాలని విద్యాధికారి శ్రీనివాస్ సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ ధర్మేంధ్ర, ఆంజనేయరాజు, మంజుల, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరం

జఫర్‌గడ్, నవంబరు4, ప్రభాతవార్త:

మండలంలోని సూరారం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గర్బకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. సర్పంచ్ మేడిపల్లి రాజేశ్వరి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యవర్గ సభ్యులు చింతకుంట్ల ఉపేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూపాడి రైతులకు పశుగ్రాసాల పెంపకం పశువులకు వస్తున్న జబ్బుల గురించి దూడలకు నట్టల నివారణ గురించి రైతులకు వివరించారు. ఈ శిబిరంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ పులిచేరి మౌనిక, పీవీ.నర్సింహారావు, వెటర్నరీ యూనివర్శిటీ డాక్టర్ ఎం.సతీష్‌పాడి పశువులకు గర్బకోశ వ్యాధులకు ఎదకు రాని పశువులకు చూడీ పరీక్షలు చేసి 69పశువులకు చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు. 45దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. కార్యక్రమంలో పశువైద్యసిబ్బంది బత్తిని నరేష్, విజయడైరీ మేనేజర్ లింగారెడ్డి, గోపాలమిత్ర సూపర్‌వైజర్ వై.రాజేశ్వర్‌రావు, గోపాలమిత్రలు గుజ్జరిరాజు, చిలువేరునాగేష్, కత్తుల లచ్చయ్య, సాంబరాజు రవి, యూనివర్శిటీ పశువైద్య విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# శివాలయంలో సామూహిక లక్ష్మీపూజ

*గూడూరు, నవంబర్ 4, ప్రభాతవార్త*

పవిత్ర కార్తీక మాసోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం స్థానిక సనాతన శివాలయంలో సామూహిక లక్ష్మీదేవి కుంకుమ పూజలు నిర్వహించారు.



ముందుగా ప్రకటించిన విధంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ సమూహిక కుంకుమ పూజలో స్థానిక మహిళా భక్తులు పలువురు పాల్గొని అమ్మవారికి పూజలు జరిపారు. కార్తీక మాసోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి నిత్యం ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం నిర్వహించిన కుంకుమ పూజ అనంతరం ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం యదావిధిగా ఆకాశ దీపావిష్కరణ, పంచహారతి నిర్వహించారు. ఈ కార్యక్రమాలో ఆలయ కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు జెడ్పీ కోప్ పరామర్శ

*గూడూరు, నవంబర్ 4, ప్రభాతవార్త*

మండలంలోని వివిధ ప్రాంతాలలో ఇటీవల పలు కారణాల నేపథ్యంలో మృతి చెందిన వారి కుటుంబాలను జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. మృతుల చిత్ర పటాల వద్ద



పుష్పాంజలి ఘటించారు. గూడూరుకు చెందిన మాజీ వైస్ఎంపిపి కంకటి నర్సయ్య కుమారుడు శ్రీనివాస్ ఐదు రోజుల క్రితం మృతి చెందగా శుక్రవారం వారి ఇంటికి వెళ్లిన కాసిం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన ట్రాన్స్‌కో ఎడిఇ అర్జున్ పవార్ కూడా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అదే విధంగా మచ్చర్ల గ్రామంలో మృతి చెందిన కొట్టెం రాంచంద్రయ్య, పొనుగోడు గ్రామంలో మృతి చెందిన మంగ కొమురమ్మల కుటుంబ సభ్యులను కూడా కాసిం పరామర్శించి ఓదార్చారు. పరామర్శించిన వారిలో కాసిం వెంట టిఆర్ఎస్‌పార్టీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పలువురు ఉన్నారు.

# కోటి ఉత్తరాల ఉద్యమ కన్వీనర్‌గా సామల

*కేసముద్రం, నవంబర్ 4, ప్రభాతవార్త*

బిసి కుల గణనకై చేపట్టిన కోటి ఉత్తరాల ఉద్యమ కార్యక్రమానికి రాష్ట్ర కన్వీనర్‌గా కేసముద్రం మండలానికి చెందిన సామల నరసయ్యను నియమించినట్లు ఉద్యమ రూపకర్త పరికిపండ్ల అశోక్ శుక్రవారం ప్రకటించారు. మూడు దశాబ్దాలుగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న నరసయ్యను ఈ పదవికి అర్హుడిగా గుర్తించడం జరిగిందని, ఇతను తెలంగాణా రాష్ట్రంతో పాటు గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల ఇంచార్జిగా కూడా కొనసాగుతారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అప్పగించిన



# టిఎంఎం మండల అధ్యక్షుడిగా హరీష్

*గూడూరు, నవంబర్ 4, ప్రభాతవార్త*



తెలంగాణ మాలమహానాడు (టిఎంఎం) మండలశాఖ అధ్యక్షుడిగా పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన చీదురు హరీష్ నియామకమయ్యారు. ఈమేరకు గూడూరులో నిర్వహించిన మండల కమిటి ఎన్నిక అనంతరం టిఎంఎం జిల్లా అధ్యక్షుడు గుర్రాల లింగయ్య నియామకపత్రం అందజేసారు. వర్కింగ్ ప్రసిడెంట్‌గా దార రఘు, ప్రధాన కార్యదర్శిగా నూనె రాములును నియమించినట్లు ప్రకటించారు. టిఎంఎం రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, రాష్ట్ర పోలిట్‌బ్యూరో చైర్మన్ అశోద భాస్కర్‌ల పర్యవేక్షణలో ఈ ఎన్నిక నిర్వహించినట్లు లింగయ్య తెలిపారు.

# చికిత్స పొందుతూ వివాహిత మృతి

*గూడూరు, నవంబర్ 4, ప్రభాతవార్త*

ఆత్మహత్యాయత్నానికి పాల్పడి వరంగల్‌లోని ఎంజిఎంలో చికిత్స పొందుతున్న మండలంలోని గాజులగట్టు శివారు పాటిమీదిగూడెంకు చెందిన పెనక మౌనిక (25) శుక్రవారం మృతి చెందినట్లు ఎస్ఐ దిలీప్ తెలిపారు. భార్యభర్తల మధ్య గొడవల నేపథ్యంలో మౌనిక ఈనెల 1న ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా ఆమెను చికిత్సకై గూడూరు సిహెచ్‌సికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలోని అయోధ్యాపురం వద్ద వారు వస్తున్న ద్విచక్రవాహనం అదుపుతప్పి పడిపోయిందని, ఈ సంఘటనలో మౌనిక తీవ్రంగా గాయపడగా తొలుత గూడూరు ఆసుపత్రికి ఆ తర్వాత వరంగల్ ఎంజిఎంకు తరలించి చికిత్స అందిస్తుండగా ఆమె శుక్రవారం మృతి చెందిందని ఎస్ఐ తెలిపారు. మృతురాలి తండ్రి అయోధ్యాపురం శివారు రాంపూర్‌కు చెందిన ముయ్యబోయిన సాంబయ్య ఫిర్యాదు మేరకు మృతురాలి భర్త మల్లేష్‌పై 304ఎ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# పోడు సర్వేను వేగవంతం చేయాలి

*కేసముద్రం, నవంబర్ 4, ప్రభాతవార్త*

మండలంలో పోడు భూముల సర్వేను వేగవంతం చేయాలని డిఆర్‌డిఓ సన్యాసయ్య అధికారులను ఆదేశించారు. మండలంలోని



తాళ్లపూసపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహిస్తున్న పోడు భూముల సర్వే కార్యక్రమాన్ని డిటిడిఓ ఎర్రయ్యతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఓ సన్యాసయ్య మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హత కలిగిన పోడు రైతులందరికీ హక్కుపత్రాలు ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన రైతులందరూ తమ భూములను సర్వే చేయించుకోవాలని, సర్వేలో ఏదైనా సమస్య తలెత్తితే తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న రికార్డుల ఆధారంగా సర్వేను కొనసాగించాలని అధికారులకు సూచించారు. అనంతరం మన ఊరు-మన బడి కార్యక్రమం కింద జరుగుతున్న పనులను పరిశీలించి పనులు త్వరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదే ప్రాంగణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఫరీదుద్దీన్, ఎంపిడిఓ రోజారాణి, వైస్ ఎంపిపి నవీన్‌రెడ్డి, సర్పంచ్ రవిచందర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగిన బాలిక మృతి

*కేసముద్రం, నవంబర్ 4, ప్రభాతవార్త*

మండలంలోని పెనుగొండ శివారు గోప్యతండాకు చెందిన గుగులోతు నందిని (14) అనే విద్యార్థిని గత నెల 17న పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. మహబూబాబాద్‌లో చదువుతున్న బాలిక నందిని హాస్టల్‌లో ఉండేందుకు నిరాకరించడంతో తల్లి మందలించగా మనస్తాపానికి గురైన బాలిక పురుగులమందు తాగిందని, చికిత్సకై తొలుత మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో ఆ తర్వాత వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్న క్రమంలో నందిని శుక్రవారం మృతి చెందిందని, మృతురాలి పెదనాన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.




# సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

*కేసముద్రం, నవంబర్ 4, ప్రభాతవార్త*

మండలంలోని కల్వల గ్రామంలో నూతనంగా చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ



పనులను శుక్రవారం గ్రామపంచాయతి ఆధ్వర్యంలో ప్రారంభించారు. గ్రామ ప్రజల సౌకర్యం దృష్ట్యా రూ.6 లక్షల నిధులు వెచ్చించి ఈ రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రారంభ కార్యక్రమంలో గంట రామ్మోహన్‌రెడ్డి, దయ్యాల యాకన్న, గంట బాలకృష్ణారెడ్డి, పెరుమాండ్ల ఎల్లగౌడ్, జిన్నా సంజీవరెడ్డి, మెండు శేఖర్‌రెడ్డి, చింతనూరి రాజయ్య, బొగ్గుల నాగయ్య, పంచాయతి కార్యదర్శి పాల్గొన్నారు.

# అంగరంగవైభవంగా శ్రీ శివ భక్తమార్కండేయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

*బచ్చన్నపేట, నవంబరు4, ప్రభాతవార్త:*

బచ్చన్నపేట మండలకేంద్రంలోని శివభక్తమార్కండేయ దేవాలయ ప్రథమ వార్షికోత్సవ ప్రత్యేకపూజలు శుక్రవారం రెండవరోజు ఘనంగా జరిగాయి.



ఉదయం గణపతిపూజ, స్థాపిత దేవత హోమంలు, శాంతికళ్యాణం, పూర్ణాహుతి, మహా ఆశీర్వచనం, రిత్విక్‌సన్మానం, తీర్థప్రసాద వినియోగంలు, భక్తులకు తీర్థప్రసాదాల వినియోగం, మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మహా అన్నదాన కార్యక్రమాన్ని దాతలు గుండ కేశవులు, మంగళపల్లి కృష్ణమూర్తి, గణపురం నాగేష్, మలిపెల్లి సిద్దిలింగం, మామిడాల పాండు, వేముల సత్యనారాయణ, భక్తమార్కండేయ సేవాసమితి నాయకులు మచ్చ నరేందర్, బేతి కృష్ణమూర్తి, గుర్రపు బాలరాజు, కుడికాల లక్ష్మణ్, బత్తిని సద్దిరాములు, ఆనంద్, మురళి, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, శ్రీమరి, నాగేష్, పెండెంనాగష్, శ్రీనివాస్, చంద్రయ్య, సిద్దిలింగం, పాండుతదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు ఇంటివద్దకే ఆసరాపెన్షన్

*బచ్చన్నపేట, నవంబరు4, ప్రభాతవార్త:*

పూర్తిగా లేవలేని స్థితిలో ఉన్న వృద్ధులకు ఇంటివద్దకే ఆసరా పెన్షన్ అందిస్తున్నట్లు బచ్చన్నపేట సర్పంచ్ మల్లారెడ్డి తెలిపారు. సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి ఆదేశాల ప్రకారం గ్రామంలో ఆసరా పెన్షన్లు తీసుకోలేని వృద్ధులకు ఇంటింటికి వెళ్లి డబ్బులుపంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ మంజుల, బీపీఎం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నందు వృద్ధులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ సర్పంచ్ మల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలియచేశారు.



# ఉపాధ్యాయులు లెసన్ ప్లాన్ ఆధారంగా పాఠాలు బోధించాలి



### కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
ఉపాధ్యాయులు అందరూ లెసన్ ప్లాన్ తయారు చేసి, దాని ఆధారంగానే పాఠాలు బోధించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ఆదేశించారు. శుక్రవారం నాడు కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో అమలవుతున్న తొలిమెట్టు కార్యక్రమంపై మండల విద్యాశాఖ అధికారులు, మండల ఎఫ్.ఎల్ఎన్ నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వివిధ మండలాల్లో తొలిమెట్టు కార్యక్రమం అమలు తీరుపై మండల నోడల్ అధికారులను మండల విద్యాశాఖ అధికారులు అడిగి కార్యక్రమ అమలు తీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల సామార్థ్యాలను మెరుగుపరిచేందుకు తొలిమెట్టు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. దీని అమలు కోసం ఉపాధ్యాయులను ఎంపిక చేసి తగిన శిక్షణ ఇచ్చామన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి డి.వాసంతి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి. ఏ.శ్రీనివాస్, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ బి.రాధ, ప్లానింగ్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్, జెండర్ కోఆర్డినేటర్ బి.జయ, మండల విద్యాశాఖ అధికారులు రామ్ కిషన్ రాజు, వెంకటేశ్వరరావు, రమాదేవి, రవీందర్, ఎఫ్.ఎల్.ఎన్ మండల నోడల్ అధికారులు రామ్‌ధన్, వేణు ఆనంద్, రవికుమార్, సాంబశివారెడ్డి, రిసోర్స్ టీచర్లు, కంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ బస్టాండ్‌కు అనేక అవస్థలు

### మహిళా మౌళిక సదుపాయాలపై నిర్లక్ష్యం
### ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళ ప్రయాణికులు
### అనేక సంవత్సరాలుగా పట్టించుకోని ఆర్టీసి అధికారులు

**ప్రభాతవార్త, భీమదేవరపల్లి**
ముల్కనూర్ ఆర్టీసీ బస్టాండ్ అనేక సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురై అవస్థలు పడుతుంది. ముల్కనూర్ బస్టాండ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నలభై సంవత్సరాల పైనే నిర్మితమై ఉన్నది. ఈ బస్టాండ్ అసంపూర్ణ నిర్మాణాలతో శిథిలావస్థలోకి చేరుకున్న ప్రయాణికుల మౌలిక సదుపాయాలపై అధికారులకు పట్టింపు లేక నిర్లక్ష్యానికి గురవుతుంది. ముల్కనూర్ బస్టాండ్ ప్రాంతం నుంచి భారతదేశంలో మొట్టమొదటిసారిగా మహిళలు సమిష్టి కృషితో ముల్కనూర్ మహిళా స్వకృషి కలిగి ఉండడం ఈ ప్రాంత ప్రత్యేకత ఈ డైరీకి దాదాపుగా 180 గ్రామాల మహిళలకు సంబంధం కలిగి ఉండి మహిళా డైరీకి నిరంతరం ప్రయాణిస్తూ ఉంటారు. అంతేకాకుండా ఐసీడీఎస్ కార్యాలయ మహిళా సిబ్బంది ఉన్నత ప్రాథమిక పాఠశాల కాకుండా మండల కేంద్రంలోని మండల ప్రభుత్వ సంబంధిత కార్యాలయాలకు మహిళా ఉద్యోగస్థులువెయ్యికి పైగా కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని హన్మకొండ డిగ్రీ కళాశాలకు ఇంజనీరింగ్ కళాశాలకు విద్యార్థినిలు ప్రయాణిస్తూ ఈ బస్టాండ్ యందు మరుగుదొడ్లు మూసివేత నీటి సౌకర్యం లేక పట్టించుకునే నాథుడు లేక ప్రయాణికులకు అవస్థలకు గురవుతున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ పరిసర ప్రాంతమంతా అనేక సంవత్సరాలుగా అపరిశుభ్రతతో దుర్వాసనలతో సంతరించుకొని ఉండడం ప్రత్యేకత అని ప్రయాణికులు వాపోతున్నారు. ఈ బస్టాండ్‌లో కనీసం మంచినీటి సౌకర్యం లేకపోవడం మరుగుదొడ్లు పనిచేయకపోవడం మూసి ఉండడం అపరిశుభ్రతను కలిగి ఉండడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మహిళా ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని మహిళా ప్రయాణికులు ఇబ్బందులను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసి అధికారులను ప్రయాణికులు వేడుకుంటున్నారు.



# కార్మికుల కార్యాలయంలో కేటుగాళ్ళు అరెస్ట్

**వరంగల్ క్రైమ్ నవంబర్ 4(ప్రభాతవార్త):**
నకిలీ ధృవ పత్రాలతో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సహకారంతో తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి పథకాల సొమ్ము కాజేసిన ముఠాలోని ఇద్దరు నిందితులను టాస్క్ ఫోర్స్ నర్సంపేట, నెక్కొండ పోలీసులు సంయుక్తంగా శుక్రవారం అరెస్ట్ చేయగా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సహ మరో ఐదుగురు నిందుతులు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. నిందితుల నుండి దరఖాస్తులు, సిపియూ, మానిటార్, సెల్ ఫోన్, ఐదు వేల నగదును స్వాదీనం చేసుకున్నారు. పోలీసులు ఆరెస్టు చేసిన వారిలో వరంగల్ జిల్లాకు చెందిన రాపాక వీరభద్రస్వామి 47, వర్ష రవి39, మరో ఐదుగురు మహమ్మద్ అలీ, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, లావుడ్యా నరసింహ, చందు, లావుడ్యాపుల్యా, చిందం అశోక్ ఉన్నారు. ఈ అరెస్ట్‌కు సంబంధించిన వరంగల్ పోలీస్ కమీషనర్ వివరాలను వల్లడిస్తూ తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రతి సందర్బాంల్లో వివిధ పథకాల ద్వారా ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని అందజేస్తోంది. ఈ ముఠా సభ్యులు. ఇందులో భాగంగా నిందితుల్లో ఒకడైన వర్ష రవి నర్సంపెట పట్టణంలో డిటిపి సెంటర్ నిర్వహిస్తుండేవాడు. ఇతని సహకారంతో పథకాలను అవసరమైన మరణ, వివహ, బ్యాంక్ ఛాలాన్లు, హస్పటల్ డిస్చార్జ్ కార్డులను నకిలీ ధృవీకరణ పత్రాలను సృష్టించి వీటి ద్వారా కార్మికుని పేరు మీద కార్మక సంక్షేమ పథకాలకు దరఖాస్తు ఫారాలను నర్సంపేట అసిస్టెంట్ లేబర్ అధికారికి అందజేసేవాడు. ఈ విధంగా ఈ ముఠా ఇప్పటి వరకు మొత్తం తొమ్మిది మంది కార్మికులకు సంబంధించిన వివిధ కార్మిక పథకాల వచ్చిన 18 లక్షల 70వేల రూపాయాలను ముఠా స్వాహ చేసింది. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి నర్సంపేట నెక్కొండ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన టాస్కోఫ్ర్స్ అదనపు డిసిపి వైభవ్ గైక్వాడ్, ఏసిపి జితేందర్‌రెడ్డి, ఇన్స్‌పెక్టర్లు నరేష్ కుమార్, వెంకటేశ్వర్లు , నెక్కొండ, నర్సంపేట ఎస్.ఐ ఫర్వీన్, శ్రీలక్ష్మి, టాస్కోఫ్ర్స్ ఎస్.ఐ లవణ్ కుమార్, టాస్కోఫ్ర్స్ హెడ్ కానిస్టేబుళ్ళు శ్యాంసుందర్, అశోక్, కానిస్టేబుల్లు నాగరాజు, స్రుజన్, సురేష్, నవీన్, శ్యాం,శ్రీనులను పోలీసు కమీషనర్ అభినందించారు.






# మహిళల కలల సాకారం కోసం శిక్షణ కార్యక్రమం

**భీమదేవరపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త**
భరతమాత మండల సమైక్య కేంద్రం నందు మహిళలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలో గత రెండు రోజులుగా భరతమాత మండల సమైఖ్య విజన్ బిల్డింగ్ మూడోది శిక్షణ కార్యక్రమంలో మహిళలు రాబోయే ఐదు సంవత్సరాల్లో మహిళలు తమ కలలను ఏ విధంగా సహకారం చేసుకోవాలని అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీపీఎం అనిల్ కుమార్, ఎం. దాసు జే. ప్రకాష్, శ్రీకాంత్, ఏపీఎం కోటి ఏపీఎం దేవానంద్, సీసీలు మండల సమైక్య పాలకవర్గం అన్ని గ్రామాల అధ్యక్షులు వీవోఏలు తదితరులు పాల్గొన్నారు



## జిల్లాలో ధాన్యం
# కొనుగోలు కేంద్రాలకు సర్వంసిద్ధం

### ప్రత్యేక అధికారుల నియామకం
### రైతులకోసం టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు
### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జనగామ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులనుంచి ధాన్యం కొనుగోలు చేయుటకు ఐకేపీ, పీఏసీఎస్ ద్వారా జిల్లా వ్యాప్తంగా 167కేంద్రాలను సిద్ధం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తాగునీరు, విద్యుత్‌సరఫరా సౌకర్యాలు కల్పించామన్నారు. టార్పాలిన్, గన్నిసంచులు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ప్రతీసెంటర్‌కు డీఆర్‌డీఏ, డీసీఓ నుంచి సిబ్బంది అందుబాటులో ఉంటారని వారు ప్రతీరోజు కేంద్రాలను తనిఖీ చేస్తారన్నారు. వ్యవసాయ అధికారులు వరిధాన్యం కొనుగోలు విషయంలో మాయిశ్చర్ చూసి రైతులకు టోకెన్లు ఇవ్వాలన్నారు. నాణ్యత ప్రమాణాలు, రవాణా, తదితర అంశాలపై రైతులకు అధికారులు అవగాహన కల్పించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం రవాణా చేయుటకు వాహనాలు సిద్ధంగా ఉంచాలన్నారు. రవాణా చేయుక్రమంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఇబ్బందులు పరిష్కారం కోసం కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్‌రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో టోల్‌ఫ్రీ నంబర్ 6303928718కు కాల్ చేయాలని ఇరవైనాలుగు గంటలూ మూడు విడుతల వారిగా సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. టెలీకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, రెవెన్యూ డివిజన్ అధికారులు మధుమోహన్, క్రిష్ణవేణి, డీఆర్‌డీవో జి.రాంరెడ్డి, డీసీవో కిరణ్‌కుమార్, డీసీఎస్‌వో రోజారాణి, డీఎం సంధ్యారాణి, జిల్లా అధికారులు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# కాజిపేట అభివృద్ధికి నిరంతరం కృషి

### ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ముఖాముఖి కార్యక్రమం
### ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను విని పరిష్కరించేందుకు గత కొన్ని రోజులుగా ముఖాముఖి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం కాజిపేటలోని కూరగాయల మార్కెట్ వద్ద మున్సిపల్ కమీషనర్ ప్రావీణ్య, కార్పొరేటర్లు అన్ని విభాగాల అధికారులతో కలిసి 47, 48, 67, 62, 63 డివిజన్ల ప్రజలతో ముఖాముఖిని నిర్వహించి వారి నుండి 35 ఫిర్యాదులను స్వీకరించి ఆయా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని చీఫ్ విప్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరంగల్ నగరానికి ముఖ ద్వారమైన కాజిపేట ప్రాంత అభివృద్ధికి నిరంతరం తాను కృషి చేస్తున్నానన్నారు. అభివృద్ధి అనేది నిరంతరం ప్రకియ కాబట్టి పలు దశలుగా ఈప్రాంత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతం విద్య, ఆధ్యాత్మిక, వ్యాపార కేంద్రంగా వర్ధిల్లుతుందన్నారు. అన్ని మతాలు, ప్రజల బాయ్ బాయ్ సిద్దాంతంతో స్నేహపూర్వకంగా మెలగడం కాజిపేట్ ప్రత్యేకత అని అన్నారు. గత కొన్ని రోజులుగా జాతీయ రహదారిపై కొంత మంది కూరగాయాలు అమ్మడం వలన ట్రాఫిక్ జామ్ ప్రమాదాలు జరుపుతుండడమే కాకుండా కూరగాయల మార్కెట్ వ్యాపారాలు తమకు నష్టం జరుగుతందని గతంలో చీఫ్‌విప్‌కు తమ ఫిర్యాదును అందియ్యడంతో నేడు ముఖాముఖి కార్యక్రమంలో ఇరు వర్గాలతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. అల్లాగే ప్రజల నుండి మున్సిపల్ సంబంధిత, విద్యుత్, రోడ్లు, ఆరోగ్యపర, పింఛన్లు, మిషన్‌భగీరథ, స్మశాన, వాటికలు, ఇలా పలు సమస్యలను తమ దృష్టికి తీసుకుఆవడం జరిగిందని వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, కార్పొరేటర్లు సంకు నర్సింగ్, ఎలకంటి రాములు, విజయ, శ్రీరాజలి, మాజీ కార్పొరేటర్ అబూ బకర్, రైతు సమన్వయ జిల్లా కోఆర్డినేటర్ సుంచు కృష్ణ, తెరాస నాయకులు సుంచు అశోక్, డివిజన్ అధ్యక్షులు రంజిత్, కోటిలింగం, పాలడుగుల శివ, అధికారులు పాల్గొన్నారు.

